



22ND ANNIVERSARY
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక


బుధవారం 19-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 131 రూ॥ 6.00


## వైద్యానికి "చీడ" వైద్యాధికారులే "పీడ" ఎపిసోడ్-1

# దైవాదీనం రోగుల ప్రాణం..

# అధికారులకు లంచాలు సంతర్పణం




## జిల్లా వైద్యాధికారుల తీరుపై మీ "నేటిధాత్రి"లో వరుస కథనాలు ఎపిసోడ్-2

- శంకర్ దాదాలతో ఆసుపత్రులు.. ఠాగూర్ సినిమా వైద్యాలు!
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాసుపత్రులు!
- కళ్ళు మూసుకొని లంచాలు జేబులో పెట్టుకుంటున్న అధికారులు!
- లంచాలు ఇస్తే చాలు ఆసుపత్రులకు పర్మిషన్ ఇచ్చేస్తున్నారు.
- పుట్ట గొడుగుల్లా స్కానింగ్ సెంటర్లకు అనుమతులు ఇస్తున్నారు.
- డిమాండ్ సప్లై సూత్రం వదిలేస్తున్నారు.
- ఆసుపత్రులు పెరిగినా, స్కానింగ్ సెంటర్లు ఎన్ని వచ్చినా ఖరీదు తగ్గడం లేదు.
- పేదలకు కొంతలో కొంతైనా ఉపశమనం లేదు.
- లక్షలు ఖర్చు చేస్తున్నా మెరుగైన వైద్యం అందడం లేదు.
- ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న జిల్లా వైద్యాధికారులు
- తనిఖీలు లేవు, ఆసుపత్రుల మీద నిఘా లేదు.
- మామూళ్ల మత్తుకు అలవాటు పడిన వైద్యాధికారులు
- ఆసుపత్రులపై, క్లినిక్ లపై, స్కానింగ్ సెంటర్లపై,ల్యాబ్ లపై సరైన పర్యవేక్షణ లేదు.
- తెలంగాణ వ్యాప్తంగా విచ్చలవిడిగా "భృణహత్యలు" జరుగుతున్నా చర్యలు లేవు.
- ఇటీవలే జనగాం జిల్లాలో ఓ మహిళ చనిపోయిన ఘటన వెలుగు చూసింది.
- పత్రికల్లో వార్తలు వచ్చినపుడు రెండు రోజులు హడావుడి చేస్తున్నట్లు నటిస్తారు.
- అధికారులు సొమ్ములు వసూలుకోసం మాత్రమే పనిచేస్తారు?
- ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతను గాలికి వదిలేస్తున్నారు!?
- ఆసుపత్రులు తప్పుల మీద తప్పులు చేస్తున్నా ఉపేక్షిస్తున్నారు.
- వైద్యం కోసం వచ్చిన వాళ్లు చనిపోతే తూ తూ మంత్రంగా సెటిల్మెంట్లు చేస్తున్నారు.
- పనిలో పనిగా వాళ్ల జేబులు నింపుకుంటున్నారు?
- ఆ జిల్లా వైద్యాధికారి పేదల పక్షపాతి అనే వార్త ఒక్కటి కనిపించడం లేదు.
- ప్రయివేట్ ఆసుపత్రుల దోపిడీ కంట్రోల్ చేసినట్లు ఒక్క వార్త రావడం లేదు.
- అప్పుడు కూడా చేతులు తడుపుకొని వదిలేస్తున్నారు?
- పత్రికల్లోని వార్తలే వీరికి ఆదాయ మార్గాలై పోతున్నాయి!
- కూర్చున్నచోటికే లక్షలు వచ్చిపడుతున్నాయి.
- దైవాధీనం రోగి ప్రాణం...

అధికారులకు లంచాలు సంతర్పణం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

హైదరబాద్, నేటిధాత్రి:


తెలంగాణలో ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చిన వారి పరిస్దితి దైవాదీనం అన్నట్లే వుంది. కాలం కలిసి వస్తే, భూమ్మీద నూకలు బాకి వుంటే బతుకుతారు. అందులోనై నమ్మకమైన వైద్యుడుంటే ప్రాణాలు నిలుపుకుంటారు. లేకుంటే యమ ధర్మరాజు వద్దన్నా ఆసుపత్రులు పైకి పంపించేస్తుంటారు. వినడానికి కాస్త కటువుగానే, ఇబ్బందిగానో అనిపించొచ్చు. కాని ఇదే నిజమని అనేక సార్లు అనేక ఆసుపత్రులు నిరూపిస్తున్నాయి. అలాంటి అనేక ఘనలు మన కళ్లముందే వున్నాయి. చక్కగా నడుచుకుంటూ ఆసుపత్రులకు వెళ్లిన వాళ్లు శవాలైన తిరిగి వచ్చిన వాళ్లున్నారు. అది వైద్యం సర్గిగ్గా చేయరాని వైద్యుల నిర్లక్ష్యంతోపాటు, కాసులు తప్ప వైద్యం తెలియని వాళ్లు చేతుల్లో ప్రజలు ప్రాణాలు పెట్టడమే అవుతుంది. పేరుకు పెద్ద ఆసుపత్రులు. అందమైన అద్దాల మేడలు. అయినా వైద్యం నాసిరకమే...ఇద్దరు మనుషులు అటూ తిరగలేని చోట్ల లో కూడా ఆసుపత్రులు వెలుస్తున్నాయి. కుప్పలు తెప్పలుగా, పుట్టగొడుగుల్లా జిల్లా కేంద్రాలలో వెలుస్తున్నాయి. అందుకు పర్మిషన్ ఇస్తున్న వారికి ప్రజల ప్రాణాల మీద శ్రద్దలేదు. వృ త్తి మీద గౌరవం లేదు. కర్తవ్యం వారికి అవసరం లేదు. వైద్య పట్టా వున్న ప్రతి వాళ్లు ఆసుపత్రులు పెట్టుకుంటున్నారు. వైద్య పట్టా లేకపోయినా నలుగురు వైద్యులును పిలించుకొని ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నారు. వైద్యమంటే కిరాణా దుకామైపోయింది. ఆ దుకాణాలుపోయి మాల్స్ ఏర్పాటై ప్రజలకు చవకగా వస్తువులు అందిస్తున్నారు. కాని ఆసుపత్రలు సంఖ్య వందలు దాటుతున్నా వైద్యం మాత్రం మరింత ఖరీదైపోతోంది. ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకపోతోంది. దీనంతటికీ కారణం జిల్లాలను పర్యవేక్షిస్తున్న వైద్యాదికారులే అనే విమర్శలు కోకొల్లలున్నాయి. జిల్లా వైద్యాధికారుల పోస్టు కోసం లక్షలు చెల్లించి వస్తున్నారన్న ఆరోపణలు దాదాపు అందరి మీద వున్నాయి.

ప్రజలకు సేవ చేసే పోస్టింగ్ కోసం లక్షలు ఖర్చు చేయాల్సిన అసవరం ఏముంది? ఆసుప్రత్రులు ఎక్కువ వున్న జిల్లాలలనే ఎందుకు ఎంపిక చేసుకోవాల్సి వస్తోంది. పోటీ పడి మరి ఆయా జిల్లాలనే ఎందుకు కావాలని కోరుకుంటున్నారు. వైద్యులుగా సేవలందించేందకు చదువుకున్న వాల్లు పోస్టింగ్‌ల కోసం ఆరాటపడడంలో ఆంతర్యమేముంది. ఇదంతా వ్యవస్దకు తెలుసు. పాలకులకు తెలుసు. ఆ శాఖలో వున్న వాళ్లందరకీ తెలుసు. అయినా మారరు. తెలంగాణలో శంకర్ దాదాలు నడిపిస్తున్న ఆసుపత్రుల సంగతి జిల్లా వైద్యాధికారులకు తెలియదా? తెలిసినా చర్యలు తీసుకున్న దాఖాలాలున్నాయా? ఠగూర్ సినిమాను చూపిస్తున్న ఆసుపత్రులు కళ్లముందు కనిపిస్తున్నా అదికారులు పట్టించుకుంటున్నారా? ఆ ఆసుపత్రుల మీద చర్యలు తీసుకుంటున్నారా? అదీ లేదు. ప్రజల ప్రాణాలంటే కాసులతో బేరమే అన్నట్లు వైద్యం సాగుతుంటే చేష్టలుడిగి చూస్తున్నారు. అదికారులు లంచాలు జేబుల్లో పెట్టుకుంటున్నారు. లంచం లేకుండా ఏదీ జరడం లేదు. ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. లంచగొండి అదికారి తప్పుడు ఆసుపత్రుల మీద చర్యలు తీసుకోలేరు. ఆసుపత్రులు ఎన్ని వస్తే ప్రజలకు అంత మేలు జరగాలి. కాని జరుగుతుందా? లేదు. డిమాండ్ అండ్ సప్లైకి పొంతన లేదు. ఆసుపత్రుల మధ్య పోటీ తత్వం వుండాలి. కాని అవగాహన మాత్రమే వుంటోంది. ప్రజలను పీడించడంలో ఖరీదు మాత్రమే కనిపిస్తోంది. నాణ్యమైన వైద్యం ఎలాగా సరిగ్గా అన్ని ఆసుపత్రుల్లో అందడం లేదు. కనీసం పేద ప్రజలకు కాస్తో కూస్తో వెసులుబాటు ధరలో వైద్యం చేయడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. అదే సమయంలో విచ్చలవిడిగా స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. అందుకు అధికారులు అనుమతులిస్తున్నారు. దోపడీని పంచేస్తున్నారు. ఎన్ని ఆసుపత్రులు వచ్చినా సరే లక్షలు ఖర్చు కాకుండా వైద్యం అందడం లేదు. ఇంత జరుతున్నా జిల్లా వైద్య ఉన్నతాధికారులు చోద్యం చూస్తూనే వుంటారు.

ఆసుపత్రులు తప్పు చేయాలి. అధికారులకు జేబులు నిండాలి. ఇదే కాన్సెప్ట్ సాగుతోంది. జిల్లా వైద్యాదికారులు ఆసుపత్రులు సందర్శించేది లేదు. నిఘా పెట్టి ఆసుపత్రుల దోపడీని అరికట్టేది లేదు. ప్రజలకు మేలైన మెరుగైన వైద్యం అందుతుందా చూసే దిక్కులేదు. మామూళ్ల మత్తుకు బాగా అలవాటు పడ్డారు. కేవలం ప్రైవేటు ఆసుపత్రుల నుంచి లంచాలు వసూలు చేసుకునేందుకు మాత్రమే వైద్యాదికారులు పనిచేస్తున్నారు? అనే అపవాదులున్నాయి. ఆసుపత్రులు తప్పుల మీద తప్పులు, ప్రాణాల మీద ప్రాణాలు తీస్తున్న పట్టించుకోవడం లేదు. వైద్యం కోసం వచ్చి, వైద్యం వికటించి చనిపోయినా సరే తూతూమంత్రంగా అదికారులు పర్యవేక్షిస్తున్నారు. కాని చర్యలు తీసుకోవడంలేదు. పైగా తూతూ మంత్రంగా సెటిల్ మెంట్లు చేసి వదిలేస్తున్నారు. కాని ఆసుపత్రులను మూసేయించడంలేదు. ఆసుపత్రులకు భయం పెట్టడం లేదు. లంచాల కోసం ఆసుపత్రులను భయపెట్టిస్తున్నారే గాని, మెరుగైన వైద్యం అందించాలన్న ఆదేశాలు జారీ చేస్తున్న దాఖాలాలు లేవు. ఇదే అదునుగా వసూళ్లపర్వంలో జేబులు నింపుకుంటున్నారు. లక్షలు సంపాదిస్తున్నారు. పోస్టింగ్ కోసం చేసిన ఖర్చుకు పదింతలు సంపాదించుకునేందుకు ఆరాటపడుతున్నారు. జిల్లా వైద్యాదికారులు పేదల పక్షపాతి అనే వార్త ఇటీవల కాలంలో ఒక్కటీ కనిపించడం లేదు. గతంలో కొంత మంది వైద్యాధికారులు పేరుకోసం పనిచేసేవారు. ప్రజల ప్రాణాల కోసం పనిచేసేవారు. మంచి పేరు సంపాదించుకోవాలనుకునేవారు. కాని ఇప్పుడు అవార్డుల కోసం పనిచేయడం లేదు. నగదు రివార్డులుగా మారిన లంచాల కోసం పనిచేస్తున్నారు. అందుకే ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ కంట్రోల్ చేస్తున్న వైద్యాదికారి అని ఒక్క వార్త రావడం లేదు. అంటేనే ఆ స్దానంలో వున్న అదికారులు తలదించుకోవాలి. తెలంగాణ వ్యాప్తంగా బ్రూణ హత్యలు జరుగుతున్నాయి. ఇటీవల జనగాం జిల్లా కేంద్రంలో ఓ మహిళ కూడా చనిపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. అలా నిత్యం జిల్లా కేంద్రాలైన పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో ఎన్ని జరుగుతన్నాయన్నదానిపై నిఘా కొనిసాగిస్తున్నారా? కనీసం పర్యవేక్షిస్తున్నారా? పత్రికల్లో ఎప్పుడైనా వార్తలు వచ్చినప్పుడు మాత్రమే జిల్లా వైద్యాదికారులు హడావుడి చేస్తారు. అందులోనూ కూడా సంపాదన వెతుక్కుంటున్నారు. పత్రికల్లో వార్తలు కూడా వాళ్లకు లంచాలు సమకూర్చుతున్నాయి. జిల్లా వైద్యాధికారులకు ఆదాయ మార్గాలౌతున్నాయి. కూర్చున్న చోటే లక్షలు వచ్చి పడుతున్నాయి. అలా చేతులు తడుపుకుంటూ ఆసుపత్రులను వదిలేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లను చూసి చూడనట్లు వుంటున్నారు. చర్యలు అనే పదం తీసి ఎప్పుడో పక్కన పెట్టేసుకున్నారు. జేబులు నిండడమే లెక్క అనుకొని సాగుతున్నారు. ఇలాంటి పరిస్దితులను సృష్టించుకొని కోట్లు కూడబెట్టుకుంటున్నారు. ఆ తర్వాత రాజకీయాల్లో చేరాలనుకుంటున్నారు. జిల్లా వైద్యాధికారులుగా పనిచేసిన వాళ్లలో చలా మంది వచ్చే ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్దమౌతున్నారు. కోట్లు కూడా ఖుర్చు పెట్టైనా సరే ప్రజా ప్రతినిధులు కావాలనుకుంటున్నారు. అలా లంచాల మత్తులో జోగుతున్న జిల్లా వైద్యాధికారులు ఎవరు? అనే దానిపై నేటిధాత్రి ఇన్‌వెస్టిగేషన్ టీమ్ చేసిన తయారు చేసిన నివేదికలు ఒక్కొక్కటీ వార్తల రూపంలో త్వరలో ....వరుస కథనాలు..




# నేటిధాత్రి
22nd ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక


బుధవారం 19-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 131 రూ॥ 6.00


## బీజేపీ జేబు సంస్థగా ఈసీ!

- 22 శాతం ఓట్ల తొలగింపు దుర్మార్గం
- ఎస్ఐఆర్ గడువు పొడిగించాలి: పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర ఎన్నికల సంఘంపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సంఘం బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తెలంగాణలో 22 శాతం ఓట్లు తొలగించడం అన్యాయమని మండిపడ్డారు.
రాష్ట్రంలో 73 లక్షల ఓట్లు తొలగించి, మొత్తం 92 లక్షల ఓట్లను ప్రశ్నార్థకంగా మార్చారని ఆరోపించారు. ముఖ్యంగా పేదలు, వలస కూలీల ఓట్లే ఎక్కువగా తొలగించారని అన్నారు.
అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## ఉద్యమకారుల గుర్తింపునకు ముసాయిదా



- పోరాటమే ప్రాతిపదికగా వర్గీకరణ
- అమరుల కుటుంబాలు, క్షతగాత్రులు, జైలుకెళ్లిన వారికి ప్రత్యేక గుర్తింపు
- త్వరలో అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ విధివిధానాలపై కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరుల కుటుంబాలు, గాయపడినవారు, జైలు జీవితం గడిపినవారు, కేసులు ఎదుర్కొన్నవారితో పాటు క్రియాశీల ఉద్యమకారులను గుర్తించేలా ముసాయిదా రూపొందించారు. త్వరలో అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి, సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించనున్నారు.





# బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం మాదే!

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం

## 2029లోనూ కాంగ్రెస్‌దే అధికారం: సీఎం రేవంత్‌రెడ్డి

- పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం
- అమరవీరుల స్తూపం తరహాలో పాపన్న విగ్రహం
- 2029లోనూ కాంగ్రెస్‌దే అధికారం
- డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లు గెలుస్తాం
- తలరాతలు మార్చేది చదువే
- బీసీల లెక్కలు తేల్చింది మేమే



హైదరాబాద్, నేటిధాత్రి:
బీసీల సమగ్ర లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
పాపన్న గౌడ్ పోరాటం అద్భుతమని కొనియాడిన సీఎం.. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికీ ఉండాలని స్పష్టం చేశారు. చరిత్రను చెప్పుకోవడంలో తెలంగాణ వెనుకబడిందన్నారు.
బీఆర్ఎస్ అక్రమ సంపాదనతో సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. 2029లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.
"తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులు, పేదలు, బడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.
శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులు కల్పించామని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబానికి ఫామ్‌హౌస్‌లు వచ్చాయని, కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వ్యాఖ్యానించారు.



కేసీఆర్ ప్రభుత్వం చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పు తెలంగాణకు భారంగా మారిందని విమర్శించారు. వడ్డీలు చెల్లించిన తర్వాత మిగిలిన నిధులతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు.

## హరీశ్‌రావు కాదు.. అబద్ధాల రావు!


### హరీశ్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సెటైర్లు



హైదరాబాద్, నేటిధాత్రి:
మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. "హరీశ్‌రావు కాదు.. అబద్ధాల రావు" అంటూ ఎద్దేవా చేశారు. 22ఏ అంశంలో కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా వ్యవహరించి.. దాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు.
గతంలో సాఫ్ట్‌కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ భూములు కాకపోతే వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమన్నారు.
కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించబోమని పేర్కొన్న పొంగులేటి.. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్ల తొలగింపునకు కుట్ర చేస్తున్నాయని చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. వారి పప్పులు ఉడకనివ్వబోమని హెచ్చరించారు.

## పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి!

- నిషేధిత భూముల వ్యవహారంలో నైతిక బాధ్యత వహించాలి
- సారీ చెప్పి చేతులు దులుపుకోవడం కుదరదు: హరీశ్‌రావు



హైదరాబాద్, నేటిధాత్రి:
నిషేధిత జాబితాలో భూముల చేరిక వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ తప్పిదాలకు ప్రజలను బాధ్యులను చేయడం సరికాదని మండిపడ్డారు.
నిషేధిత జాబితాలో చేరిన భూములను తొలగించే వరకు బీఆర్ఎస్ ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫిర్యాదుల నంబర్ పనిచేయడం లేదని ఆరోపించారు.
"ప్రభుత్వ నంబర్ పనిచేయకపోయినా.. మా జనతా గ్యారేజ్ తెలంగాణ భవన్ తలుపులు ప్రజల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి" అని హరీశ్‌రావు అన్నారు. నిషేధిత జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.

## భూ దోపిడీ రెండింతలు!

- 22ఏ నిషేధిత జాబితా పేరుతో స్కెచ్
- రేవంత్ సర్కార్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్



హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూ దోపిడీ రెండింతలు పెరిగిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. ప్రజలకు కేటాయించిన భూములు, పరిశ్రమలకు ఇచ్చిన స్థలాలు, ప్రభుత్వం విక్రయించిన భూములను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని మండిపడ్డారు.
దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూములను లాక్కొని భూమాఫియాకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. భూ అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఈటల స్పష్టం చేశారు. పేదలు, రైతులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ మాఫియాకు కొమ్ముకాయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నిషేధిత భూముల సమస్యలకు పరిష్కారం

**24 గంటల్లో 34 రిజిస్ట్రేషన్లు పూర్తి**
**15 రోజుల పాటు ప్రత్యేక కమిటీ పరిశీలన**

హైదరాబాద్, నేటిధాత్రి :
22ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన ప్రైవేట్ భూముల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్--మల్కాజ్‌గిరిలో 30, రంగారెడ్డిలో 4 కలిపి 24 గంటల్లో 34 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు ప్రత్యేక కమిటీ 15 రోజుల పాటు ప్రతిరోజూ దరఖాస్తులను పరిశీలించనుందని తెలిపారు. చట్టబద్ధమైన పేదల భూమిలో ఒక్క అంగుళం కూడా తీసుకోబోమని స్పష్టం చేశారు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే!

- ఏడాదిన్నరపాటు ట్రాఫిక్ ఆంక్షలు
- ఏడు ఫ్లైఓవర్లు..ఏడు అండర్‌పాస్‌ల నిర్మాణం



హైదరాబాద్, నేటిధాత్రి:
కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్ అమల్లోకి వచ్చింది. హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,300 కోట్లతో చేపడుతున్న ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్‌పాస్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ఏడాదిన్నరపాటు ఆంక్షలు కొనసాగనున్న నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. డ్రోన్లతో ట్రాఫిక్ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు సీపీ వెల్లడించారు.

## ఎల్‌నినో వేళ.. ప్రతి నీటి చుక్కకూ లెక్క!

### తాగునీటికే తొలి ప్రాధాన్యం.. పంటలకూ భరోసా

- కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం.. గోదావరిలో 68.1 శాతం నిల్వలు
- నాగార్జునసాగర్‌లో 164 టీఎంసీలు.. సింగూరు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం




హైదరాబాద్, నేటిధాత్రి:
ఎల్‌నినో ప్రభావంతో వర్షాలపై అనిశ్చితి ఉన్న నేపథ్యంలో నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కృష్ణా బేసిన్‌లో 76.63 శాతం, గోదావరి బేసిన్‌లో 68.1 శాతం నీటి నిల్వలు ఉన్నట్లు సమీక్షలో వెల్లడైంది. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 164 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. మరో 47 శాతం వరద జలాలను స్వీకరించే అవకాశం ఉందని వివరించారు. తాగునీటి అవసరాలను కాపాడుతూనే ఖరీఫ్ పంటలకు అవసరమైన సాగునీటిని అందించాలని మంత్రి సూచించారు.
జలాశయాల్లో ఉన్న స్థూల నిల్వలతో కాకుండా వాస్తవంగా వినియోగించగల నీటి లెక్కలతోనే నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైరా, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, లోయర్ మానేరు తదితర ప్రాజెక్టుల నీటి పరిస్థితిని సమీక్షించారు. సింగూరు డ్యామ్ భద్రత, మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను భద్రతతో వేగవంతం చేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై సాంకేతిక, న్యాయపరమైన బలమైన వాదనకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. 2025, 2026 సంవత్సరాల నీటి నిల్వలు, ప్రవాహాలను పోల్చి సాగునీటి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నమ్మదగిన ప్రవాహాలు, వాస్తవిక వర్షపాత అంచనాల ఆధారంగానే నీటి విడుదల నిర్ణయాలు ఉండాలని స్పష్టం చేశారు. నిలువునా ఉన్న పంటలను కాపాడేందుకు అందుబాటులోని ప్రతి నీటి వనరును సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. రైతులకు నీటి లభ్యతపై ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను పారదర్శకంగా తెలియజేయాలని సూచించారు. జలాశయాల సామర్థ్యం, ప్రస్తుత నిల్వలు, కేటాయింపుల వివరాలను ప్రతి నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. మూసీ జలాలను కూడా సమర్థంగా వినియోగించి రైతులకు ప్రయోజనం కల్పించాలని మంత్రి సూచించారు. తాగునీటిని కాపాడుతూ.. రైతు పంటను నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.




## పేదలకు ఎకరం భూమి పంపిణీ!

- అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పథకం
- పేదల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం: కవిత

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని భూమిలేని పేదలకు ఎకరం చొప్పున భూమి పంపిణీ చేసే 'భూలక్ష్మి' పథకం అమలు చేస్తామని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు.
ప్రభుత్వం పేదల అసైన్డ్ భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం తీసుకుందని ఆరోపించారు. పేదలకు భూమి జీవనాధారమని, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను సేకరించి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.
బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం మాటల్లోనే.. ఆచరణలో లేదని కవిత విమర్శించారు.


నిష్పక్షపాత వార్తల నిలయం
# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక


బుధవారం 19-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 131 రూ॥ 6.00



నేటిధాత్రి

# 22వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

వసంతాల అక్షరోద్యమం




మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ముష్కరుల కదలికలపై కన్నేయాలి!



**డెస్క్, నేటిధాత్రి:**
గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన వెనక అల్‌ఖైదా అనుబంధ సంస్థల ప్రమేయం ఉన్నట్లు అంతర్జాతీయ సంస్థలు గుర్తించాయి. ఐక్యరాజ్య సమితి కూడా దీనిని గుర్తించింది. భారత్‌లో దాడులకు అల్‌ఖైదా పథకాలు రచిస్తోందని, అనుబంధ సంస్థలను ప్రోత్సహిస్తోందని అంటున్నారు.
ఢిల్లీ ఎర్రకోట ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా... ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటికిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. తర్వాత ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణకాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రరిస్టుల లక్ష్యం భారత్ దాడులు జరిగిన ప్రతిసారీ రుజువు అవుతూనే ఉంది. ఈ విషయంలో వారికి గట్టి బుద్ధి చెప్పకపోతే దేశం మరిన్ని దాడులకు గురికాక తప్పదు.
ఇదిలావుంటే పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ హిందువులపై అక్కసు వెళ్లగక్కారు. దేశ విభజన సమయంలో దాదాపు 30 శాతంగా ఉన్న హిందువులు ఇప్పుడు 3 శాతానికి పడిపోయారు. బెదిరింపులు, ఒత్తిళ్లతో మతమార్పిళ్లు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పాక్‌లో ఇప్పుడు ఉన్న 3 శాతం మంది హిందువులను పాక్ ముస్లింలు భరించే స్థితిలో లేరని జర్దారీ చేసిన వ్యాఖ్యలు మనకు ఓ హెచ్చరిక లాంటివి. ఈ క్రమంలో ప్రతి ఉగ్రదాడి వెనక పాక్ హస్తం ఉండడంతో పాటు, నిరంతరం అది ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూనే ఉంది. ఇటీవల పాక్‌కు చెందిన మాజీమంత్రి ఒకరు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్‌కు శిష్యుడినని ప్రకటించుకున్నారు. ఇవన్నీ కూడా తేలికగా తీసుకోరాదు. కేవలం ఆపరేషన్ సిందూర్‌తో ఇది సమసిపోలేదని గుర్తించాలి. ఎప్పటికప్పుడు దాడుల ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు భారత్‌కు సవాల్ విసురుతూనే ఉన్నారు.
మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు.
ఉగ్రవాదులను గుర్తించి, వారి కదలికలను ప్రజలు కూడా గుర్తించాలి. మన పక్కన ఎవరు ఏం చేస్తున్నారో కన్నేసి ఉంచాలి. ఎందుకంటే మతమార్పిళ్లు, దాడులు ఆయుధంగా ఇస్లామిక్ ఉగ్రవాదులు నిరంతరం పంజా విసురుతూనే ఉన్నారు.
పుణెలో టీసీఎస్ కంపెనీలో మతమార్పిడికి ఎలాంటి కుట్రలు చేశారు చూశాం. ఇవన్నీ ఓ పద్ధతి ప్రకారం జరుగుతున్నాయి. ఇలాంటి ముష్కరులకు మనదేశంలో ఉండే స్థానం లేకుండా చేయాలి. పుల్వామా దాడి తర్వాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఏదో రకంగా ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదులతో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు.
ఇకపోతే గతంలో ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడికి సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండటం మంచిది. ఎవరు ఎలా ఉంటున్నారో గుర్తించాలి. వారి నయవంచక మాటలకు నమ్మి మోసపోవద్దు. ముఖ్యంగా ఎక్కడెక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్తగా వస్తూ పోతున్న వారి కదలికలను గుర్తించాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు.. ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా అధికారుల బాధ్యతలను భుజాన వేసుకోవాలి. దుర్ఘటనలు జరిగిన తర్వాత చింతించే బదులు అనుమానంతో మన పనులు మొదలు పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకోకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండడం అలవర్చుకోవాలి.
ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో.. ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉన్నవారు కూడా మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణాలు తీయడం ఓ లెక్క కాదని గతంలో రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థలు వేటాడుతూనే ఉన్నాయి. పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం వివిధ రూపాల్లో మనపై నిరంతరం దాడులకు పురమాయిస్తోంది.
ఈ దేశంపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు మనదేశం ఏమయినా ఫర్వాలేదు.. తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నారు.
ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్ర మూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్ధనా మందిరాలు ఇలా... ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, మెట్రో స్టేషన్లలో ప్రజలే అనుమానంతో పరిశీలన చేయాలి. పోలీసులకు అనుమానాలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే నిఘా పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోగలం.

# విగ్రహం తొలగింపుపై నన్నపునేని నరేందర్ ఆగ్రహం



**ఉద్యమ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం ఎందుకు తొలగించారు?**

- ప్రజల మనోభావాలను గౌరవించాలి.. నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- రేపు నర్సంపేట బంద్‌కు బీఆర్ఎస్ పిలుపు





వరంగల్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమానికి విశేషంగా కృషి చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించడం బాధాకరమని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం గృహనిర్బంధంలో ఉన్న ఆయన తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మరణించిన వ్యక్తిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కక్ష సాధింపు రాజకీయాలు సరికావు

స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని నరేందర్ ఆరోపించారు. ఒక విగ్రహాన్ని తొలగిస్తే.. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు పలు చోట్ల పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. అప్పుడు పోలీసు యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు.

### ఉద్యమ నేత విగ్రహం ఎందుకు తొలగించారు?

బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తూ.. తెలంగాణ కోసం పోరాడిన పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించడం ఏమిటని నరేందర్ ప్రశ్నించారు. ప్రజల మనోభావాలను గౌరవించకుండా తీసుకున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
పెద్ది సుదర్శన్‌రెడ్డి అంత్యక్రియల అనంతరం ఆయన అస్తికలను భద్రాచలంలో కలపకముందే ఆయన కుటుంబంపై వివక్ష చూపడం ఎందుకని ప్రశ్నించారు. పెద్ది కుటుంబంపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

### ప్రతి గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేస్తాం

పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని నరేందర్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. నర్సంపేట ప్రజలు ఇప్పటికే బయటకు వచ్చారని, రానున్న ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు.
ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం గుర్తించాలని నరేందర్ అన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు వ్యవహారంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

### రేపు నర్సంపేట బంద్‌కు పిలుపు

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రాత్రికి రాత్రే తొలగించారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. విగ్రహం తొలగింపుతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.
ఈ ఘటనను నిరసిస్తూ బుధవారం నర్సంపేట పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్‌కు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

### ప్రజల మనోభావాలను గౌరవించాలి

పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు వ్యవహారం నర్సంపేటలో రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఒకవైపు విగ్రహం తొలగింపుపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. మరోవైపు బుధవారం బంద్‌కు పిలుపునివ్వడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు కోరుతున్నారు.

# దిమాగీ నక్సల్స్.. మరో పార్టీ పుట్టుక

**ప్రధాని నోట మాట రావడం ఆలస్యం.. సామాజిక మాధ్యమాల్లో ఉత్పన్నం**




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
'కాక్రోచెస్' అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల ఆధారంగా కాక్రోచ్ జనతాపార్టీ పుట్టుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తన సత్తా చాటింది. ఇప్పుడు ఇలాంటిదే మరో పార్టీ పుట్టుకు వచ్చింది.
సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించామని.. దిమాగీ నక్సల్స్ మాత్రం మిగిలారంటూ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా కొత్త పార్టీ పుట్టుకువచ్చింది. మోదీ ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోనే 'దిమాగీ నక్సల్' అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్‌లో తెరిచిన పార్టీ ఖాతాలకు అనూహ్య ఆదరణ లభించింది. ఇన్‌స్టాలో 1.81 లక్షల మంది, ఎక్స్‌లో 7,000 మంది ఆ ఖాతాలను అనుసరించారు. ఇన్‌స్టాలో 'దిమాగీ నక్సల్ జనతా పార్టీ' అనే పేరుతో ఖాతాలు తెరిచారు.
యువత ప్రశ్నించడమే కాదు, సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా వెతకాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో చేసిన వ్యాఖ్యల సంగతి ఎలా ఉన్నా యువత ప్రశ్నిస్తూనే ఉంది. సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రధాని మోదీ అనడం చూస్తుంటే.. పాలకులు ఎందుకన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారంలో ఉన్న పాలకులది కాదా అన్నది తేల్చాలి.
2014లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు యువతకు ఎన్నో ఆశలు కల్పించింది. ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగం విస్తరణ, పెట్టుబడుల పెంపు, అవినీతి నిర్మూలన, నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి అంశాలపై ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ మరచిపోవడం మోదీకి తగదు. ఇవన్నీ పక్కన పెట్టి దిమాగీ నక్సల్స్ అని మేధావులను దూషించడం కూడా సరికాదు.
ఇప్పటివరకు యువతకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయంటే.. చెప్పలేం. ఆందోళనలు చేస్తున్న యువతను చూసైనా పాలకులు కళ్లు తెరవాలి. పేపర్ లీకేజీలతో విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లడం వల్లనే కదా యువత ఆందోళన బాట పట్టింది. నీట్ వివాదం ఈపరిస్థితికి ఒక ఉదాహరణ మాత్రమే. విద్యార్థులు నెలల తరబడి ఆందోళనలు చేస్తే, వారి సమస్యలను వినడం, విచారణ జరిపించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం లాంటి పనులను ప్రభుత్వం చేయడంలేదు. పైగా నిరసనకారులకు 'పరిష్కారం మీరే చూపండి' అని చెప్పడం ద్వారా ఏం సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో మోదీ చెప్పాలి.
ఈ చర్య నిశితంగా పరిశీలిస్తే ప్రభుత్వం పాలనా బాధ్యతల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. పరిష్కారం చూపాలంటే ముందు యువతకు అధికారంలో భాగస్వామ్యం కల్పించాలి. నిజానికి యువత కోరుతున్నది కూడా ఈ దేశ అభివృద్ధిలో తమను కూడా భాగస్వాముల్ని చేయమని, తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించమని అంటున్నారు. తద్వారా వికసిత భారత్‌లో తమను కూడా భాగస్వాములను చేయమంటున్నారు. ఇవి ఏవీ జరగకుండా, అన్నింటికీ దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి ఎలా జరుగుతుందని అనుకుంటున్నారో వివరించాలి. యువత ప్రశ్నలు నీట్‌కే పరిమితం కావాల్సిన అవసరం లేదు. పెరుగుతున్న విదేశీ అప్పు, ధరలు, నిరుద్యోగం, అవినీతి ఆరోపణలు, పరిపాలనలో జవాబుదారీతనం, రాజకీయ ఫిరాయింపులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల వ్యవస్థ వంటి కీలక సంస్థల స్వతంత్రతపై వ్యక్తమవుతున్న సందేహాలు.. ఇవన్నీ ప్రశ్నించాల్సిన అంశాలే. అయితే ప్రభుత్వం తన అధికారాన్ని ప్రశ్నను అణచడానికి కాకుండా, సమస్యను పరిష్కరించడానికి వినియోగిస్తే అసలు సమస్యే ఉండదు. కానీ ప్రభుత్వ ధోరణి అలా కనిపించడం లేదు. యువత పరిష్కారాలు చూపాలి, అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నించకూడదు అంటే కుదరదు. అందుకే దిమాగీ నక్సల్ అనగానే పార్టీ పుట్టుకు వచ్చింది. ఇది ఓ రకంగా ప్రశ్నించడానికే అనుకోవాలి. ప్రశ్నలకు నాయకులు పరిష్కారాలు చూపించడానికి సిద్ధంగా ఉండాలి.




# 29న రైతు పంచాయితీకి సిద్ధమవుతున్న పంజాబ్ రైతులు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రతిపాదిత భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా పంజాబ్ రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా జగ్జీత్ దల్లేవాల్ నేతృత్వంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 29న దేశ రాజధానిలో 'రైతు పంచాయితీ' జరుగనున్నది.
కాగా ఆదివారం ఢిల్లీ మార్చ్‌కు బయలుదేరిన వందలాది మంది రైతులను పంజాబ్ వైపున గల ఖనౌరీ సరిహద్దు వద్ద జింద్ పోలీసులు అడ్డుకున్నారు. బారికేడింగ్‌తో ఆ మార్గాన్ని సీల్ చేశారు. జగ్జీత్ దల్లేవాల్ హర్యానా–పంజాబ్ సరిహద్దులోని దాతాసింగ్ వాలా గ్రామం నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వరకు 'కిసాన్ బచావో పాదయాత్ర' నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇది ఆగస్టు 29న రాజధానిలో 'రైతు పంచాయితీ'తో ముగుస్తుందని తెలియజేశారు. కిసాన్ మోర్చా ప్రతినిధులకు హర్యానా అధికారులకు మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

# ఘనంగా వెలిగేటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలు





- అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్.. ఘనంగా సన్మానం
- పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.. 100 మంది యువకుల రక్తదానం
- గ్రేటర్ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటుతాం: వెలిగేటి రవికుమార్





వరంగల్, నేటిధాత్రి:
తెలంగాణ రక్షణ సేన పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిగేటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం తూర్పు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు, రవికుమార్ యువసేన సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### అభిమానుల సందడి.. ఘనంగా సన్మానం

పుట్టినరోజు సందర్భంగా వెలిగేటి రవికుమార్‌ను అభిమానులు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించారు. రవికుమార్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానుల సందడి నెలకొంది.



### 100 మందితో రక్తదాన శిబిరం

పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని రవికుమార్ యువసేన, అభిమానుల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

### గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఈ సందర్భంగా వెలిగేటి రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక కార్పొరేటర్ స్థానాలను గెలుచుకుని తెలంగాణ రక్షణ సేన సత్తా చాటుతామని పేర్కొన్నారు.
పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, తనపై నమ్మకం ఉంచి వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు ఈ సందర్భంగా రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నూరున్నీసా, మానిపాటి రమేష్, అఖిల్ తేజ, భరత్ శివ, నాని, సంతోష్‌తో పాటు వెలిగేటి రవికుమార్ యువసేన మిత్రబృందం సభ్యులు, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### రాజకీయంగా బలపడే దిశగా అడుగులు

పుట్టినరోజు వేడుకల సందర్భంగా పార్టీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని రవికుమార్ అనుచరులు పేర్కొన్నారు. యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.


# నేను కూడా దిమాగీ నక్సలైట్‌నే

**ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కేజ్రీవాల్ వ్యాఖ్య**

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రశ్నించే వారంతా దిమాగీ నక్సల్స్ అంటూ తాజాగా ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇప్పటికే చిదంబరం తదితరులు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా అరవింద్ కేజ్రీవాల్ కూడా మోదీ వ్యాఖ్యలకు ఘాటుగానే స్పందించారు.
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా దిమాగీ నక్సల్స్ అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగుతూనే ఉంది. మోదీ వ్యాఖ్యలపై స్పందించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. తను దిమాగీ నక్సల్ అయినందుకు గర్వపడుతున్నానని చెప్పారు. తను నిజమైన దేశభక్తుడినని.. బీజేపీకి భయపడేవాడిని కాదని అన్నారు.
80వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దేశంలో ఆయుధాలు పట్టి అడవుల్లో ఉండే నక్సల్స్‌ను అంతం చేశామని.. దిమాగీ నక్సల్స్ హింసను ప్రేరేపించేందుకు ఎదురు చూస్తున్నారని.. సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.
నిర్భయంగా ప్రశ్నించే వారు దిమాగీ నక్సల్స్.. ఎవరైతే బీజేపీకి భయపడకుండా ప్రశ్నిస్తారో వాళ్లంతా మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్స్. ఒకవేళ భగత్‌సింగ్, అంబేద్కర్ ఇప్పటికీ బతికే ఉంటే.. వాళ్లను కూడా ప్రధాని మోదీ.. దిమాగీ నక్సల్స్ అనేవారేమోనని మండిపడ్డారు. జవాబుదారీ వ్యవస్థ, అవినీతి లేని సమాజం, ప్రజలకు సౌకర్యాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, డ్రైనేజీ వ్యవస్థ మొదలైన వాటిపై ప్రశ్నించే వారు మోదీ దృష్టిలో దిమాగీ నక్సల్సేనా అని ప్రశ్నించారు. నేను నిజమైన దేశభక్తుడిని.. అందుకే నేను దిమాగీ నక్సల్.. అంటూ చెప్పుకొచ్చారు.

# 'పెద్ది' విగ్రహ కూల్చివేతకు కాంగ్రెస్సే కారణం: ఎర్రబెల్లి దయాకర్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ భవన్‌లో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ యజమాని విద్యాసాగర్ అనుమతితోనే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం పెద్ది అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించినపుడు విగ్రహాన్ని ఎందుకు కూలగొడతుంది అని అన్నారు. కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలి. కూల్చిన చోటే విగ్రహాన్ని పెట్టాలి. నర్సంపేటలోని ప్రతి గ్రామంలో పెద్ది విగ్రహం ఏర్పాటు చేస్తాం. నర్సంపేటలో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ది ఎమ్మెల్యేగా ఉన్నపుడే జరిగాయి. నర్సంపేట



మెడికల్ కాలేజీ కి పెద్ది పేరు పెట్టాలి. పెద్ది విగ్రహం యథాస్థానంలో పెట్టకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయని ఎర్రబెల్లి హెచ్చరించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

▶▶నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

▶▶బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వేడుకలు



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరైహాపాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి

▶▶తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ గారు మాట్లాడుతూ ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలంగాణ తెలుగు తేజం గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీరుడు. ఔరంగజేబుకే ఉచ్చముటలు పట్టించిన జయశాలి అని పేదల పాలిట పెన్నిధి సమ సమాజ స్థాపన సాధనకు ప్రాణం పెట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను కొనియాడారు గోల్కొండ కోటపై విజయపతాకమే ఎగరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని 12 మంది అనుచరులతోమొదలైన సైన్యం 12 వేలకు చేరిందంటే ఆయన ఘనత అర్థం చేసుకోవచ్చు చెప్పారు 1650 లో వరంగల్ జిల్లాలోని తాటికొండ గ్రామంలో సాధారణమైన కుటుంబంలో జన్మించాడు బాల్యంలోనే తన గౌండ్ల కుల వృత్తిని పాటించనని తన తల్లి దగ్గర ప్రతిజ్ఞ చేశాడని ప్రశంసించారు శ్రామిక కులాల నైపుణ్యాలను శాస్త్రీయ జ్ఞానాన్ని నిర్వహణ నైపుణ్యాలను కలిగి ఉన్నాయని ఇవేవీ లేని వారు స్థానిక పాలకులుగా రాజులుగా ఉండడం జీర్ణించుకోలేకపోయాడు గోల్కొండ కోటపై శ్రామికుల జెండా ఎగురవేస్తానని శబదం భూనాడు అన్నట్టుగానే కోటలు కడుతూ తన సైన్యాన్ని తయారు చేసుకున్నాడు తొలి తెలుగు బహుజన చక్రవర్తిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచాడు బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని ఆనాడే పోరాటాలు చేసిన వీరుడుకులవృత్తులను ఐక్యం చేసి పోరాడాడుప్రజలను పీడుస్తున్న భూస్వాములపై దాడులు చేసే వారి ఆస్తులను హస్తగతం చేసుకొని పేద ప్రజలకు వారి భూములను పంచి పెడుతూ మిగతా సొమ్మును కోటాల కోసం వెచ్చించాడు ఔరంగజేబు మరణం గోల్కొండ రాజ్యమును భువనగిరి కోట తో సహా అనేక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాడు భారతీయ సామాజిక చరిత్రలో ఒక కళ్ళు గీసే వ్యక్తి ప్రభు హోదాను పొందడం సర్వాయి పాపన్న గౌడ్ తోనే ప్రారంభమైంది చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనతను ప్రశంసించారు ఈ విధంగా 376 వ జయంతిని మనమందరము ఆదర్శంగా తీసుకొని బహుజనులకు రాజ్యాధికారం దక్కడం కోసం తన ప్రాణం పెట్టిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బాటలోనే మనమందరము పైనిద్దామని పిలుపునిచ్చారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అన్ని గ్రామాల్లో జరపాలని తెలంగాణ స్టేట్ భీమ్ ఆర్మీ తరపున కోరుతున్నాం ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పిలిచిన గౌడ కుల సంఘాలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో మాణిక్ ప్రభు గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ సొసైటీ చైర్మన్ హనుమంతు గౌడ్ లక్ష్మయ్య గౌడ్ జహీరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ విట్టల్ గౌడ్ నరేష్ గౌడ్ కిరణ్ గౌడ్ (సర్పంచ్ దప్పూర్ ) పరమేశ్వర్ గౌడ్ భీమ్ ఆర్మీ నాయకులు గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## బహుజన సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు

▶▶జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు బత్తిని శ్రీహరి గౌడ్



**మొగులపల్లి, నేటిధాత్రి:** దోపిడి వ్యవస్థపై కలం కంటే కత్తి పదునుగా పనిచేస్తుందని నిరూపించిన యోధుడు, బహుజన సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీహరి గౌడ్ పూలమాల వేసి నివాళు లర్పించారు.

▶▶17వ శతాబ్దంలోనేతెలంగాణ గడ్డపై అగ్రవర్ణ దోపిడి వ్యవస్థపై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి పాపన్న

▶▶రాచరిక అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి రాజ్యాధికారం చేపట్టిన బహుజన నాయకుడు– 12 మందితో మొదలైనఉద్యమాన్ని 12 వేల మంది సైన్యంగా మార్చిన – కోటలు, గడీలపై దాడులు చేసి పేదలకు సంపద పంచిన దానశీలి

జిల్లా నాయకుడు వర్షలపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ పాపన్న ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. పాపన్న జన్మస్థలం ఖిలాషాపూర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలు ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న: పంచాయతీ కార్యదర్శి నరేష్, మాజారు లింగయ్య, శ్రీనివాస్, రమేష్, రాజు, సాయి రాము తదితరులు

## గురుజువాడలో సర్పంచ్ ప్రియాంక రాజేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం, కోహీర్ మండలం గురుజువాడ గ్రామంలో, గ్రామ సర్పంచ్ మైత్రో ప్రియాంక రాజేందర్ అధ్యర్యంలో మెరుగు సూరారం చెందిన మల్లారెడ్డి నారాయణ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది హాజరై, ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ ( బిపి ), షుగర్ వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు, అవసరమైన వారికి వైద్య సలహాలు మరియు మందులను కూడా అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తదుపరి అవసరమైన వైద్య సేవలు మరియు పరీక్షల గురించి వైద్యులు సూచనలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ మాట్లాడుతూ, గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఆమె ప్రజలకు తగిన సూచనలు చేశారు.

# మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తనయుడు ప్రభాకర్ జన్మదిన వేడుకలు




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గ తెలంగాణ యువ జర్నలిస్టుల ఫౌండేషన్ ( టి వై జె ఎఫ్ ) అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల వంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి పండ్లు అందజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా జర్నలిస్టులు ప్రజలకు మరింత చేరువ కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా సాధన సమితి రైతు సంఘం చైర్మన్ చిట్టెంపల్లి బాలరాజ్, అడ్వకేట్ మాణిక్ పటేల్,టి వై జె ఎఫ్, జహీరాబాద్ నియోజకవర్గం ప్రెసిడెంట్ జానారెడ్డి మరియు మరియు జహీరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇమ్రాన్ , వైస్ ప్రెసిడెంట్ వీరేశం, జర్నలిస్టుల బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఖరీఫ్ సీజన్లో..లోటు వర్షపాతమే...!

▶▶ఆశించిన మేర వర్షాలు లేక అయోమయంలో అన్నదాతలు...

▶▶ప్రస్తుతం ఆశాజనకంగా పలు పంటలు...



**జహీరాబాద్, నేటిధాత్రి:** 30వేల ఎకరాల్లో పత్తిపంట సాగు... ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ గాను మండల రైతాంగం అధిక మొత్తంలో పత్తిపంటను సాగు చేసేందుకు ఆసక్తి కనపరిచారు. దాదాపు 30 వేల ఎకరాలకు పైగా పంటను సాగు చేశారు. గత ఏడాది దాదాపు 36వేల ఎకరాల్లో పంటను సాగు చేయగా.. ఈ ఏడాది రైతులు పత్తి పంటకు బదులుగా చెరుకు, ఇతర పంటల సాగుపై దృష్టి సారించారు. అడపాదపగా కురిసిన సాధారణ వర్షాలతో ప్రధానంగా.. మంజీర నది పరివాహక ప్రాంతం, ఝరాసంగం, మాచునూర్, ఎల్గోయి, బోరేగావ్, బొపన్ పల్లి, నర్సాపూర్, తుమ్మనపల్లి, తదితర గ్రామాలకు చెందిన పత్తిపంట సాగు ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది. త్వరలోనే అడపాదడపాగా, మోస్తారు భారీ వర్షాలు కురిస్తేనే పత్తిపంటను కాపాడుకోవచ్చని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి నేటివరకు కురిసిన సాధారణ వర్షాలతో.. వర్షపాతం నెలకొంది. ఖరీఫ్ సీజన్ కు ముందు ఓ మోస్తారు భారీవర్షం కురవడంతో మండలంలోని రైతాంగం దాదాపు 70 / 75 శాతం మేరకు వేల ఎకరాల్లో వివిధ రకాల వంటలను సాగు చేశారు. అనంతరం దాదాపు పాతిక రోజులకు పైగా వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురయ్యారు. వేల ఎకరాల్లో వేసిన పత్తిపంట మొలకెత్తుక పోవడంతో తిరిగి విత్తనాలు నాటారు. జూన్ ప్రారంభదశలో వేసిన పత్తిపంట ఆశాజనకంగా ఉండడం, తర్వాత వేసిన పత్తిపంట కాస్త ఎదుగుదల లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జూన్, జూలై మాసాల్లో సాధారణ వర్షాలు, ఆగస్టులో (ఈ నెల 17 వరకు) సాధారణ వర్షంకంటే అతితక్కువ వర్షాలు కురిశాయి. గత ఏడాది కురిసిన అతిభారీ వర్షాలతో ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వివిధ రకాల పంటలు తీవ్రంగా నష్టపోయాయి.

▶▶ప్రస్తుతం ఆశాజనకంగా పత్తిసాగు.... మండలంలో సాగుచేసిన పత్తిపంట సాగు ప్రస్తుతం ఆశాజనకంగా ఉన్నప్పటికీనీ "ఎల్ నీనో" ప్రభావంతో చిరుజల్లులు, మోస్తారు సాధారణ వర్షాలే తప్ప అతిభారీ వర్షాలు కురవకపోవడంతో రైతు లు ఆందోళన చెందుతున్నారు. అతి త్వరలోనే పెసర, మినుము, సోయా పంటలు కోతదశకు చేరుకున్నాయి. కురిసిన సాధారణ వర్షాలతో సాగుచేసిన పప్పుధాన్యాల సాగు ఆశాజనకంగా ఉ న్నాయి. అతిభారీ వర్షాలు కురిస్తే చేతికివచ్చిన పప్పు ధాన్యాల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లి ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.



▶▶ఈ ఏడాది ఖరీఫ్ లో లోటు వర్షపాతమే... ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి ఆగస్టు 17వరకు సాధారణ, అతి సాధారణ వర్షాలు కురవడంతో లోటు వర్షపాతం నమోదు అయ్యింది. జూన్ మాసంలో 119.5 మి.మీ గాను 105 మి.మీ. జూలై మాసంలో 211.3 మి.మీ గాను178. ఆగస్టు మాసంలో 83.1 (ఆగస్టు 17వరకు) 32.8 మి.మీ వర్షం మాత్రమే కురిసి ంది. ఆగస్టు మాసంలో 61శాతం తక్కువ వర్షపాతం కురిసింది. ఖరీఫ్ సీజన్ లో లోటు వర్షపాతం కురిసింది.

▶▶ఆశాజనకంగా పత్తిపంట రాంచందర్ రైతు, ఝరాసంగం మండల బోరేగావ్... ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి సాధారణ వర్షాలే కురిశాయి. జూన్ ప్రారం భం, జూలై చివరి, ఆగస్టు తొలి వారంలో కురిసిన సాధారణ, మోస్తారు వర్షాలతో ప్రస్తుతం పత్తిపంట సాగు ఆశాజనకంగా ఉ ంది. భారీ వర్షాలు కురిస్తేతప్ప పంటను సాగు చేయడం సాధ్యం కాదు, వర్షాలు విస్తారంగా కురిస్తేనే పంట దిగుబడి వచ్చే ఆస్కారం అధికంగా ఉండనుంది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయాం. ఈఏడాది తీవ్ర వర్షాభావం తో సాగు చేసిన పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది.

## సామాజిక న్యాయానికి స్ఫూర్తి 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్'

▶▶జగిత్యాల కలెక్టరేట్ లో ఘనంగా జయంతి వేడుకలు...

▶▶పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.....



**జగిత్యాల, నేటిధాత్రి:** మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

▶▶ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా చరిత్రలో తనకంటూ



ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుంది. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి, అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన గాథలో ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయి. 17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్న... అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉ ండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు.

ఈసందర్భంగా ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, డి ఆర్ వో ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది,కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

▶▶ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్...




**పరకాల, నేటిధాత్రి:** విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్వి జూనియర్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అడ్మిషన్ల సమయంలో ఫీజులు తీసుకోమని చెప్పి,అనంతరం టీసీలు,సర్టిఫికెట్లు,మెమోలు ఇవ్వాలంటే ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై డీఈవో,ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ కార్యదర్శి ఎం.డి. అఫ్రోచ్,నాయకులు అజయ్, అఖిలేష్, శశి, రాంచరణ్, రాహుల్, విక్కీ,లక్ష్మణ్, చింటూ, పవన్, శివ, నాగరాజు, కార్తిక్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి బదులు ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

▶▶కామారెడ్డిపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్...




**పరకాల, నేటిధాత్రి:** కామారెడ్డి పల్లి రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి వి.విజయ్ చంద్ర పాల్గొన్నారు. అనంతరం రైతులకు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగు,ఆయిల్‌పామ్ సాగు,నానో యూరియా వినియోగం,ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పెసర, మినుము, కంది వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మంచి దిగుబడులు పొందే అవకాశం ఉందని వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్,వ్యవసాయ విస్తరణ అధికారి అహ్మద్ రజా,గ్రామ సర్పంచ్ చిర్ర అనిత రాజయ్య,ఉప సర్పంచ్ శ్రీపతి మౌనిక తిరుపతి,ప్రజా ప్రతినిధులు,వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డైరీల పంపిణీ చేసిన ఆర్ఎంపి డాక్టర్



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని పులిగిల్ల గ్రామంలో పనిచేస్తున్న ఆర్ఎంపీ వెల్దండి శ్రీనివాస్ విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో సుమారు రూ.5,000 విలువైన విద్యార్థి డైరీలను అందించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలస్వామి మాట్లాడుతూ విద్యార్థి డైరీ విద్యార్థుల విద్యాభ్యాసంలో ఎంతో ఉపయోగకరమైన సాధనమని తెలిపారు. డైరీ ద్వారా హోంవర్క్,పరీక్షలు, పాఠశాల కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సూచనలు వంటి ముఖ్యమైన సమాచారాన్ని నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు డైరీని ప్రతిరోజూ పరిశీలించడం ద్వారా తమ పిల్లల చదువు,హోంవర్క్, పాఠశాల కార్యక్రమాల గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ,సమయపాలన పెంపొందించడానికి డైరీ ఎంతగానో ఉ పయోగపడుతుందని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ,విద్యార్థి డైరీ అనేది ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య సమాచార వారధిగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతిరోజూ డైరీని రాసుకోవడం, చదువుకోవడం, తల్లిదండ్రులతో పరిశీలింపజేయడం వల్ల విద్యార్థుల్లో బాధ్యత, సమయపాలన, క్రమబద్ధమైన చదువు అలవాట్లు పెరుగుతాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డైరీలను అందించిన ఆర్ఎంపీ వెల్దండి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, ప్రదీప్,రాజేష్,విద్యా వాలంటీర్ నిరోషా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ డైరీలను అందించిన వెల్దండి శ్రీనివాస్ సేవాభావాన్ని పాఠశాల ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థుల అభ్యున్నతికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఇదేనా ప్రజాస్వామ్యం



▶▶అక్రమ అరెస్టులపై నాగూర్ల వెంకటేశ్వర్లు ఫైర్...


**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారుల గొంతు నొక్కేలా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే, ఉ ద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని భారీగా పోలీసు బలగాలను మోహరించి తొలగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విగ్రహం తొలగింపుతో పాటు అర్ధరాత్రి వేళ తెలంగాణ ఉద్యమకారులను ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను గౌరవించాల్సిన ప్రభుత్వం వారి నిరసన హక్కును అణచివేయడం తగదన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఎందుకు తొలగించారో ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదన్నారు. అరెస్టు చేసిన తెలంగాణ ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం కోసం,తెలంగాణ ఉ ద్యమకారుల ఆత్మగౌరవం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నాగూర్ల స్పష్టం చేశారు. ప్రభుత్వం అణచివేత ధోరణిని విడనాడి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన హితవు పలికారు.

## ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాల్లో కోత విధించొద్దు



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీలో 1989 నుంచి వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులను యథావిధిగా కొనసాగిస్తూ, వారి వేతనాల్లో ఎలాంటి కోత విధించవద్దని ఏఐసీటీయూ జిల్లా కోశాధికారి ఎం.డి. మాషుక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్యాలయం ఎదుట ఎన్ఎంఆర్ కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం సీడీఎంఏ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాషుక్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 1181ను అమలు చేస్తూ ఎన్ఎంఆర్ కార్మికులను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించి వేతనాల్లో కోత విధించేందుకు ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. దశాబ్దాలుగా మున్సిపాలిటీల్లో సేవలందిస్తున్న కార్మికుల వేతనాలను తగ్గిస్తే వారు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఎన్ఎంఆర్ కార్మికులను యథావిధిగా ఎన్ఎంఆర్ ఉద్యోగులుగానే కొనసాగించాలని, ప్రస్తుతం అందుకుంటున్న వేతనాలను ఎలాంటి కోత లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, గోనెల శ్రీను, ఎం. చంద్రమోహన్, రామ్‌రెడ్డి, సరిత, శ్రీధర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



**నర్సంపేట, నేటిధాత్రి:** భారత తొలి తెలుగు విప్లవ వీరుడు, బహుజన రాజ్య స్థాపకుడు, స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ గౌడ సంఘ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, విగ్రహ కమిటీ అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, నాతి సదానందం, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి కుమార్ గౌడ్, ఐలుమల్లు గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, పంజాల రాజు గౌడ్, కారుపోతుల విజయ్ గౌడ్, జూలూరి హరి గౌడ్, ఐలిసాంబయ్య గౌడ్, కనుకయ్య గౌడ్, సోల్తి సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW US neti_dhatri · WATCH US Netidhatri TV · FOLLOW US netidhatri · FOLLOW US Netidhatri News
19-08-2026 నేటిధాత్రి

## మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించిన ఎస్ఐ భోగరాల అశోక్.



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలోపోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మొబైల్ ఫోన్ లభ్యమైంది సదరు మొబైల్ ఫోన్‌ను గణపురం పోలీస్ సిబ్బంది భద్రపరిచి, దాని అసలు యజమానిని గుర్తించారు అనంతరం, మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్న వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, సదరు మొబైల్ ఫోన్ అతనిదేనని నిర్ధారించుకున్న అనంతరం ఈ రోజు గణపురం పోలీస్ స్టేషన్‌లో అతనికి మొబైల్ ఫోన్‌ను అప్పగించడం జరిగింది మొబైల్ ఫోన్‌ను తిరిగి పొందిన బాధితుడు గణపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శం

**▸▸సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక జీవిత చరిత్ర: కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**▸▸ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపీఎస్**



వరంగల్, నేటిధాత్రి: బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు రిటైర్డ్ ఐపీఎస్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ



జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ. పుష్పలత, సహాయ అధికారి శంకరయ్యతో పాటు గౌడ కుల సంఘ నాయకులు చిర్ర రాజు గౌడ్, గట్టు రమేష్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, అనంతుల రమేష్ గౌడ్, లక్ష్మణ్, జనగాం శ్రీనివాస్ గౌడ్ తదితరులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బహుజనుల కోసం పోరాడి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఒక చరిత్ర అని పేర్కొన్నారు. గౌడ కులంలో జన్మించిన పాపన్న గౌడ్ బహుజనుల కోసం పాలకులను ఎదిరించి, స్వరాజ్యాన్ని స్థాపించి ప్రజలకు సేవ చేశారని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, సేవలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గౌడ కుల సంఘ నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాత గుడిబండలో దోమల నివారణకు సర్పంచ్ ఆధ్వర్యంలో మందు పిచికారి.




కోదాడ, నేటిధాత్రి: గుడిబండ గ్రామపంచాయతీ పరిధిలోని పాత గుడిబండలో దోమల బెడద నివారణకు గ్రామ సర్పంచ్ మండవ నాగయ్య ఆధ్వర్యంలో మంగళవారం దోమల మందు పిచికారి చేయించారు. ప్రజలకు వ్యాధులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైసింహారెడ్డి, కోదాడ సొసైటీ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఖాజా, రోజా, అనిత, ధారా అఖిల, సుహాసిని, సక్కు, గ్రామ సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ఝరాసంగం కేంద్రంలో గురుకుల పాఠశాల, కళాశాల ఏర్పాటు చేయాలి.



జహీరాబాద్, నేటిధాత్రి: ఝరాసంగం : ఝరాసంగం మండలానికి సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు నూతనంగా ఆమోదం పొందిన కళాశాలను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జగదీశ్వర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం భవనాల కొరత కారణంగా గురుకుల పాఠశాలను దిగ్వాల్ గ్రామంలో నిర్వహిస్తున్నారని, దీంతో ఝరాసంగం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో కేంద్రీయ పాఠశాల కోసం కేటాయించిన మండల కేంద్రంలోని భవనం ప్రస్తుతం ఖాళీగా ఉందని, ఆ భవనాన్ని గురుకుల పాఠశాల నిర్వహణకు వినియోగించాలని కోరారు. ఝరాసంగం మండల కేంద్రానికి చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో అనేక గ్రామాలు ఉన్నందున, ఇక్కడ గురుకుల పాఠశాల, కళాశాల ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు రవాణా సౌకర్యంతో పాటు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని జగదీశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రాల్లో పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దిగ్వాల్‌లో గురుకుల పాఠశాల నిర్వహించడం వల్ల ఝరాసంగం మండల కేంద్ర పరిధిలోని పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న భవనాన్ని వెంటనే వినియోగించుకుంటే పాటు, భవిష్యత్ అవసరాల కోసం మిగిలిన స్థలంలో అదనపు భవనాలు నిర్మించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం అద్దె భవనంలో గురుకుల పాఠశాల నిర్వహిస్తున్నందున, మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో అద్దె భారం కూడా ఉండదని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చొరవ తీసుకుని గురుకుల పాఠశాలతో పాటు నూతనంగా ఆమోదం పొందిన కళాశాలను కూడా ఝరాసంగం మండల కేంద్రంలో తక్షణమే ఏర్పాటు చేయాలని జగదీశ్వర్ డిమాండ్ చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణపై ప్రత్యేక ధన్యవాదాలు



గుండాల, నేటిధాత్రి: హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించడం గౌడ సమాజంతో పాటు యావత్ తెలంగాణ ప్రజలకు గర్వకారణం. ఈ మహత్తర కార్యక్రమానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ , అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌడ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఈ కార్యక్రమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ బొబ్బిలి పవన్ కళ్యాణ్ గౌడ్ గుండాల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చరిత్ర, పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవం భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు.

## ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహం చారిత్రాత్మకం

**▸▸అముదాలపల్లి మల్లేశం గౌడ్...**



పరకాల, నేటిధాత్రి: హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం తెలంగాణ చరిత్రలో ఒక గొప్ప ఘట్టమని మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ సందర్భంగా గౌడ సమాజానికి, తెలంగాణ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న గౌడ్ మహారాజ్ ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చరిత్రకు తగిన గౌరవం లభించడం సంతోషకరమని తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు గౌడ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలు, ఆత్మగౌరవ స్ఫూర్తి భావితరాలకు అందేలా ఆయన చరిత్రను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మల్లేశం గౌడ్ అన్నారు.

## రైతు బీమాపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి



**▸▸ఆర్ఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు..**

పరకాల, నేటిధాత్రి: రైతు కుటుంబాలకు భరోసాగా ఉన్న రైతు బీమా పథకాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పరకాలలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్రను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడంలో రైతు బీమా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రైతు మృతితో ఇప్పటికే కుటుంబాన్ని కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు మరింత పెరగకుండా బీమా పథకం రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పథకం కొనసాగింపుపై నెలకొన్న సందిగ్ధతకు ప్రభుత్వం వెంటనే తెరదించాలని డిమాండ్ చేశారు. రైతుల్లో నెలకొన్న ఆందోళనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏడీఏ అభిలాష్ వర్మ, నడికూడ జైసింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు చౌల రామారావు, నాగూర్ల రాజీరు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగించాలి



**▸▸టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్...**

భూపాలపల్లి, నేటిధాత్రి: తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, సామాజిక సమానత్వం కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, తెలంగాణలో సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహోన్నత యోధుడు అని అన్నారు. సామాన్య ప్రజలను ఏకం చేసి, అప్పటి సామాజిక ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజలలో ధైర్యం ఆత్మవిశ్వాసాన్ని నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాపన్న పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం



**▸▸బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్...**

మంచిర్యాల, నేటిధాత్రి: సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన సర్వాయి పాపన్న కల్లుగీత కార్మికుడిగా జీవనం సాగించారని తెలిపారు. జమీందారుల సైనికులు ఆయన కల్లుమండువపై దాడి చేసి సహచరులను గాయపరిచిన ఘటనతో అణచివేత, దౌర్జన్యాలను ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. అనంతరం అంచెలంచెలుగా బడుగు, బలహీన వర్గాలతో సైన్యాన్ని ఏర్పాటు చేసి పోరాటం సాగించారని అన్నారు. కిలాషాపూర్ కోటను నిర్మించి, ఒక్కొక్కటిగా 21 కోటలను స్వాధీనం చేసుకుంటూ చివరకు గోల్కొండ కోటను సైతం కైవసం చేసుకున్న గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. మొగల్ పాలకులు, జమీందారుల దౌర్జన్యాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. యువత పాపన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల అశోక్ వర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బొట్ల సత్యనారాయణ, జోనల్ అధ్యక్షులు అమర్‌శెట్టి రాజు, సత్రం రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగుర్ ఐ కేర్ సెంటర్ ఉచిత కంటి వైద్య శిబిరం.




జహీరాబాద్, నేటిధాత్రి: అల్గోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజల కోసం మెగుర్ ఐ కేర్ సెంటర్, జహీరాబాద్ ఆధ్వర్యంలో రేపు, 19-08-2026 (బుధవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో కంటి సమస్యలకు సంబంధించి ఉచిత కంటి పరీక్షలు, వైద్యుల సలహాలు మరియు అవసరమైన చికిత్సకు సంబంధించిన సూచనలు అందించబడతాయి. కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు తదుపరి చికిత్సకు సంబంధించిన వివరాలు తెలియజేయబడతాయి. కంటి చూపు మందగించడం, కంటి నొప్పి, కంటి మంట, కంటిలో నీరు కారడం, మసక చూపు వంటి సమస్యలు ఉన్నవారు, అలాగే వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## సాగునీటి అవసరాలకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**▸▸జిల్లా కలెక్టర్ కుమార దీపక్...**



మంచిర్యాల, నేటిధాత్రి: ఎల్ నినో నేపథ్యంలో రైతులు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో గల గొల్లవాగు మధ్యతరహా ప్రాజెక్టును సందర్శించి నీటి నిల్వ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం నేపథ్యంలో రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ప్రాజెక్టులోని నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. భీమారం మండల తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం ప్రతిపాదిత భూమి, మండలంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న వి.ఓ. భవనం పనులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ విలువైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల చదువు, పరీక్షల సన్నద్ధతపై సమీక్షించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే రీతిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడి వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై సూచనలు చేశారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలు, పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సదానందం, ఆర్.ఐ. రజిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీవి అన్ని అబద్ధాలే



**▸▸కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు కొనసాగిస్తుంది...**

**▸▸సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు...**

సిరిసిల్ల, నేటిధాత్రి: కేటీఆర్ ఆదేశాలతో సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు తీవ్రంగా ఖండించారు. ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని, ప్రజలు తిరస్కరిస్తున్నా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రావడం లేదని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని జీవోలకు చట్టబద్ధతపై హైకోర్టు మధ్యంతర స్టే విధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పథకాలను రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని సూర దేవరాజు స్పష్టం చేశారు. ఈ నెల 12న హైకోర్టు మధ్యంతర స్టే విధించిన నేపథ్యంలో, సెప్టెంబర్ 9 వరకు వేచి చూడకుండా స్టేను తొలగించేందుకు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తామని ప్రభుత్వం ఎక్కడా ప్రకటించలేదని, కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సూర దేవరాజు విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రచారాన్ని నమ్మకుండా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పథకాలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు, కూరపాటి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సెల్ పట్టణ అధ్యక్షుడు నక్క నరసయ్య, కుడికల రవికుమార్, నాయకులు బొప్ప దేవయ్య, బైరి ప్రభాకర్, కంసాల మల్లేశం, ఇప్పపుల లక్ష్మణ్, ఆడెపు ప్రసాద్, పరశురాములు, సదుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జోగపూర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ.



చందుర్తి, నేటిధాత్రి: మండలంలోని జోగపూర్ గ్రామంలో గౌడ సంఘం, గౌడ యువసేన ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీత కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, సీనియర్ న్యాయవాది, జేఏసీ కన్వీనర్ తిరుమల్ గౌడ్, సర్పంచ్ షాహనాజ్ సమీర్ హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ, మండల ప్రజాప్రతినిధులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. పాపన్న గౌడ్ కేవలం ఒక యోధుడు మాత్రమే కాకుండా సామాజిక అసమానతలను ప్రశ్నించిన ధైర్యశాలి అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమానత్వం, స్వాభిమానం ఉండాలని తన పోరాటం ద్వారా చాటి చెప్పారని తెలిపారు. జోగపూర్ గౌడ సంఘం యువకులు ఐకమత్యంతో ముందుకు సాగుతూ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. జోగపూర్ గౌడ యువకులను ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ యువసేన సభ్యులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో గ్రామ గ్రామాన ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు

**▸▸కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల్ ఆధ్వర్యంలో దొంతి జన్మదిన వేడుకలు...**

**▸▸ముఖ్యఅతిథిగా హాజరైన టీపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి...**

నెక్కొండ, నేటిధాత్రి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను నెక్కొండలోని అన్ని గ్రామాలతో పాటు నెక్కొండ అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు.

నెక్కొండ మండలంలోని అంబేద్కర్ కూడలిలో నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల్ చౌహాన్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి బర్త్డే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానుల మధ్యలో దొంతి



మాధవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ ప్రాథమిక సొసైటీ చైర్మన్ చల్ల శ్రీపాల్ రెడ్డి, రెడ్లవాడ ప్రాథమిక సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, బండి శివకుమార్, గొల్లి సుబ్బారెడ్డి, మహిపాల్ రెడ్డి, రాచకొండ రఘు, పోలిశెట్టి భాను, సింగం ప్రశాంత్, పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం మల్హర్ మండలంలోని కెజిబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థినుల వసతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం, భద్రత, క్రీడలు తదితర సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించారు."హలో స్టూడెంట్స్... ఎలా ఉన్నారు? ఎలా చదువుతున్నారు? భోజనం ఎలా ఉంటోంది? రోజూ ఏమేమి ఆటలు ఆడుతున్నారు?" అంటూ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులు తమ చదువు, పాఠశాలలో అందుతున్న భోజనం, క్రీడలు, ఇతర కార్యక్రమాల గురించి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం భవిష్యత్తులో మీరు ఏమి కావాలనుకుంటున్నారు?" అని కలెక్టర్ అడగగా, కొందరు విద్యార్థినులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కావాలని తమ ఆకాంక్షించలను వెల్లడించారు.విద్యార్థినుల సమాధానాలపై కలెక్టర్ స్పందిస్తూ గుడ్... బాగా చదవండి.... మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో చదవాలని అభినందించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు.పదో తరగతి విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసి, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, సబ్జెక్టుల వారీగా ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ, వారి సందేహాలను నివృత్తి చేసి, చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధన సాగించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.వంటగది, స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థినులకు భోజనానికి ఉపయోగించే బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. సరుకుల నాణ్యత, నిల్వ విధానం, వంటగది పరిశుభ్రత, భోజనం తయారీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేయడంతో పాటు, వంటగది భోజన ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.చదువుతో పాటు విద్యార్థినులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందించేందుకు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థినులు ప్రతిరోజూ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. యూనిఫారాలు పంపిణీని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి న ఆయన నెల రోజుల్లో పూర్తి చేసేలా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ బావుందని వంట సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఆర్డీఓ రవీందర్, డీఈఓ రాజేందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ రవి కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

▶▶ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



**మంచిర్యాల, నేటిధాత్రి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య,వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి,కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.శివాజీరావు దేశ్ పాండే లతో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కష్టపడి పనిచేసే చిన్న చిన్న లక్ష్యాలను సాధిస్తూ పెద్ద లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు.మనమంతా ఐక్యంగా ఉన్నంతకాలం అభివృద్ధి వైపు ముందుకు సాగగలుగుతామని తెలిపారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ద్వారా తెలుస్తుందని,పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.మహనీయుల ఆశయాలు,ఆదర్శాత్మక పథకాలు భవితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,వెనుకబడిన తరగతులు,గౌడ సంఘాల ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై పరిశీలన..**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండో వార్డులోని ఆర్కే-3 ప్రాంతంలోని స్మశానవాటిక, డంపింగ్ యార్డును పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ లో సీవీ రామన్ పాఠశాల నుంచి బి-జోన్ సెంటర్ వరకు నిర్మిస్తున్న సైడ్ డ్రైయిన్ పనులను పరిశీలించారు. డ్రైయిన్ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. రాజీవ్ చౌక్ కూరగాయల మార్కెట్‌ను సందర్శించి కూరగాయల నాణ్యతను పరిశీలించడంతో పాటు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి, కమిషనర్ మురళీ కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమే లక్ష్యంగా విద్యార్థులకు సకల సౌకర్యాలు


▶▶ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ....

▶▶ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి.. ఏశీఈఓ లింగాల కుమారస్వామి...



**మొగులపల్లి, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. యూనిఫాంలతో పాటు బూట్లు, సాక్సులు, విద్యా కిట్లను అందజేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈఓ లింగాల కుమారస్వామి విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, వాటిని ప్రతి విద్యార్థికి చేరవేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, రాము, నాగరాజు, రవీందర్ మరియు ఎంఆర్సీ సిబ్బంది వేణు, చంద్రమౌళి, అనిల్ కుమార్, రాజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో బహుజన ల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి పురస్కరించుకొని కల్లుగీత సహకార సంఘం లో కేక్ కట్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్క మొగిలి గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి కేకు కట్ చేసినారు ఈ కార్యక్రమం నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బత్తిని శివశంకర్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారు మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాలను కలుపుకొని గోల్కొండ ఖిలా ను కొట్టి బహుజన చక్రవర్తి అయినాడని ఆయన కొనియాడారు వారి స్ఫూర్తితో సబ్బండ జాతులు ఒక తాటిపై నడిచి గ్రామస్థాయి నుండి మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదగాలని వారు పేర్కొనడం జరిగినది ఈ కార్యక్రమంలో అరెల్లి కుమార్ గౌడ్ ఉపాధ్యక్షులు గుర్రం సదానందం గౌడ్ కారోబార్ మాజీ సొసైటీ అధ్యక్షులు ఆ రెల్లి రాజు గౌడ్ బూర రాజగోపాల్ గౌడ్ గౌడ సంఘం సీనియర్ నాయకులు నాయకపు నరసింహ రాములు గౌడ్ మాదాసు అర్జున్ గౌడ్ మార్క శ్రీనివాస్ గౌడ్ రామచందర్ రాజయ్య తదితరులుపాల్గొన్నారు

# అర్ధరాత్రి పోలీసు బలగాల మధ్య పెద్ది విగ్రహం తొలగింపు!

▶▶ నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు.. జిల్లాల పోలీస్ స్టేషన్లకు తరలింపు

▶▶ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మల దహనం.. పోలీసు బలగాలతో అట్టుడికిన నర్సంపేట



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ సివిల్ సప్లై చైర్మన్ దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపుతో నర్సంపేట నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంగళవారం తెల్లవారుజామున భారీ పోలీసు బందోబస్తు మధ్య నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి--మెడికల్ కాలేజీ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అధికారులు తొలగించారు. ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం రాత్రి నుంచే నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.విగ్రహం తొలగింపు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, పెద్ది అభిమానులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట, మహేశ్వరం మండల కేంద్రాలతో పాటు ప్రధాన రహదారులపై ఆందోళనలు చేపట్టి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. పలుచోట్ల రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.



▶▶ **అంబేద్కర్ సెంటర్‌లో నిరసన....** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పట్టణ కమిటీ, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మాజీ కౌన్సిలర్ దార్ల రమాదేవి తదితర మహిళా నాయకులు పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే అభ్యంతరం ఏమిటని వారు ప్రశ్నించారు.



▶▶ **అరెస్టులతో మరింత ఉద్రిక్తత..** విగ్రహం తొలగింపును అడ్డుకునే అవకాశం ఉందన్న సమాచారంతో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అరెస్టు చేసిన వారిని వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు సమాచారం. నల్లబెల్లి మండల కేంద్రంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసం వద్ద కూడా భారీగా పోలీసు బలగాలను మోహరించారు.నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఆసుపత్రికి వచ్చే రోగులను సైతం పోలీసులు విచారించి అనుమతించిన పరిస్థితి కనిపించింది. విగ్రహం తొలగింపు ప్రాంతానికి మీడియా ప్రతినిధులను సైతం వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నట్లు స్థానికులు తెలిపారు.



▶▶ **గద్దె కూల్చినా.. మళ్లీ విగ్రహ ప్రతిష్ఠ....** దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభకు ఒకరోజు ముందు మున్సిపల్ అధికారులు విగ్రహ గద్దెను కూల్చివేశారు.అయితే బీఆర్ఎస్ శ్రేణులు తిరిగి గద్దెను నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి విగ్రహం వద్ద పోలీసు పహారా కొనసాగింది. తాజాగా మంగళవారం తెల్లవారుజామున భారీ పోలీసు బలగాల సమక్షంలో విగ్రహాన్ని తొలగించడంతో నియోజకవర్గంలో రాజకీయ వేడి మరింత పెరిగింది.



▶▶ **ఉద్యమ యోధుడి విగ్రహాన్నే అర్ధరాత్రి తొలగిస్తారా.** బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ యోధుడి విగ్రహాన్ని అర్ధరాత్రి భారీ పోలీసు బందోబస్తు మధ్య తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. అభ్యంతరాలు ఉంటే పగటి పూట ప్రజల సమక్షంలో చర్చించి, చట్టపరమైన సమస్యలుంటే న్యాయపరమైన మార్గంలో పరిష్కరించాల్సిందని అన్నారు.ప్రజల జ్ఞాపకాలను పోలీసు బలంతో చెరిపేయలేరని, గద్దె కూల్చినా చరిత్రను కూల్చలేరని ఆయన వ్యాఖ్యానించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ ప్రస్థానం, ప్రజాసేవ, తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని ఎవరూ తొలగించలేరన్నారు.ప్రభుత్వం, అధికారులు విగ్రహం తొలగింపునకు గల కారణాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నా ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలని, ఉద్యమ యోధుల చరిత్రను గౌరవించాలని కోరారు.

▶▶ **ఆదరణ ఓర్వలేక పెద్ది విగ్రహం తొలగింపు.....** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పట్ల ప్రజల్లో ఉన్న ఆధారణ ఉరవలేకనే రాత్రికి రాత్రికి తొలగించారని వరంగల్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ స్పష్టం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజలు చూస్తున్నారని దుగ్గొండి మండలంలో నిర్వహించిన ధర్నా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

▶▶ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య....



**మంచిర్యాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్,మున్సిపల్ కమిషనర్,డి.ఈ.ఈ., ఎ.ఈ., సంబంధిత కౌన్సిలర్లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి,పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మెరుగుపడేలా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.అమ్మ గార్డెన్ ప్రాంతంలో నిర్మిస్తున్న సి.సి. రోడ్లు,డ్రైన్ల పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని,పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వైకుంఠధామం నిర్మాణ పనులను పరిశీలించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించి, పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచి,ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలలో నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చెత్త సేకరణ,తరలింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.కొంతమంది దుకాణ యజమానుల ట్రేడ్ లైసెన్సుల కాల పరిమితి ముగిసినట్లు గుర్తించి లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియలో నిర్లక్ష్యం చేయరాదని,కాల పరిమితి ముగిసిన లైసెన్సులను నిబంధనల ప్రకారం వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని,మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వాణిజ్య సంస్థల ట్రేడ్ లైసెన్సుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.డ్రైన్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు.వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.కూరగాయల మార్కెట్‌ను సందర్శించి మార్కెట్‌లో కల్పిస్తున్న సౌకర్యాలపై వ్యాపారులను వివరాలు తెలుసుకున్నారు.మున్సిపల్ కార్యాలయంలో అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.పెన్షన్ ఫైళ్ల పురోగతిని సమీక్షించి పెన్షన్ దరఖాస్తులు,ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రవితేజపై దాడి దుర్మార్గం

▶▶ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు రవితేజను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి ఈ సందర్భంగా ఏడునూతుల నిశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుపై దాడి చేయడం అంటే నేరుగా ప్రజాస్వామ్య గొంతును కిరాతకంగా నులిమేయడమేనని తీవ్రంగా మండిపడ్డారు. వార్తలు రాసినందుకే జర్నలిస్టును లక్ష్యంగా చేసుకోవడం, ఆయన కుటుంబ సభ్యులను బెదిరించడం, దాడికి పాల్పడడం, అంతేకాకుండా కులం పేరుతో దూషించడం పూర్తిగా అమానుషం, అత్యంత హేయమైన, పాశవికమైన చర్యగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై ఇలాంటి భౌతిక దాడులు చేయడం అరాచకానికి, గూండాయిజానికి పేర్ల కింద రావాలిపరాకాష్ట మాత్రమే కాకుండా సమాజానికే సవాల్ విసిరే దుశ్చర్య అని ఆయన ఘాటుగా విమర్శించారు. రవితేజపై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఉక్కుపాదం మోపేలా అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత జర్నలిస్టుకు న్యాయం జరిగే వరకు బీజేపీ పూర్తిగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి ఎరుకల గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ తాడికొండ రవి కిరణ్ పెండ్యాల రాజు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ సీనియర్ నాయకులు కొమురయ్య సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులున్నారు

## రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా



**రాయికల్, నేటిధాత్రి:** ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా సౌకర్యం లభించింది. రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య గతంలో ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పట్టణంలోని యూనియన్ బ్యాంకులో ఈ బీమా పథకాన్ని తీసుకున్నారు.దీంతో పథకం కింద మంజూరైన రూ.2 లక్షల బీమా మొత్తాన్ని మంగళవారం యూనియన్ బ్యాంకు శాఖ మేనేజర్ ఎస్.నరేష్ నర్సయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ,తక్కువ మొత్తంతో బీమా సౌకర్యం పొందే ఇలాంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉన్నత విద్యావంతులుగా ఎదగండి



▶▶ మేజర్ పంచాయతీ సర్పంచ్ సామ్రాజ్యం...

**చర్ల, నేటిధాత్రి:** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని క్రమశిక్షణతోనే ఇది సాధ్యమవుతుందని చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం అన్నారు సర్పంచ్ భర్త యువజన కాంగ్రెస్ నాయకులు వల్లి శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా ఆయన స్నేహితులు 2003-2004 విద్యా సంవత్సరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యంతో పాటు 20 స్టీల్ ప్లేట్లు పండ్లు స్వీట్స్ ను అందచేసారు ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ సామ్రాజ్యం మాట్లాడారు విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువులపైనే శ్రద్ధ సారించాలని విజ్ఞప్తి చేసారు చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని చదువుకొని ఉద్యోగం సాదించిన వారు ఉన్నత స్థితిలో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ అవసరమని క్రమశిక్షణ ఉంటే చదువులతో పాటు జీవితంలో ఉన్నత స్థితికి చేరవచ్చని అన్నారు గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు వనవాసీ సంస్థను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు విద్యార్థులు సంస్థ ఆశయాలను గుర్తెరిగి క్రమశిక్షణతో మెలగి సంస్థకు పేరు పత్రిష్టతలు తీసుకురావాలని ఆకాంక్షించారు వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు దాతల సహకారం మరువలేనిదని అన్నారు సంస్థకు ప్రభుత్వాల నుండి ఎటువంటి ఆదాయం సమకూరదని కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుని దాతలు సహకారమందించడం శుభపరిణామమని పేర్కొన్నారు విద్యార్థులు దాతల నమ్మకానికి అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో స్థిరపడాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో వల్లి శ్రీకాంత్ పాసికంటి సంతోష్ బాజీ గౌస్ పాషా ఆలం గంప మాణిక్యాలరావు కొండేటి చంద్రశేఖర్ తూము రాము తోకల నాగేంద్ర చంద్రమౌళి సాంబ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



**తాండూరు, నేటిధాత్రి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తాండూరు మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన వీరత్వం,ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా నాయకులు,గౌడ సంఘం ప్రతినిధులు స్మరించుకున్నారు.సామాన్య గౌడ కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడని పలువురు పేర్కొన్నారు.నాటి నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని తెలిపారు.పాపన్న గౌడ్ ఆశయాలు,పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సమాజంలో సమానత్వం,ఆత్మగౌరవం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్లు షేక్ మోమిన్ అలీ,శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు నవీన్ పటేల్,కటికల మల్లేష్, కార్యదర్శులు ప్రభాకర్, సాంబయ్య, సర్పంచ్ ఆకుల వెంకన్న, మరిశెట్టి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సాలిగామ భానయ్య,తాండూరు మండల గౌడ సంఘం నాయకులు భూసారపు మొండి గౌడ్,మనోహర్ గౌడ్, వెంక గౌడ్, చీకటి మొండి గౌడ్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్,పున్నం గౌడ్,భాస్కర్ గౌడ్,మైనార్టీ నాయకులు గౌస్,పప్పీ, పెద్దబోయిన రవి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక.



**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా నేరెళ్ల దేవయ్య మాదిగను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని, మహనీయుల స్ఫూర్తితో పీడిత వర్గాల భవిష్యత్తు కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణం చేపట్టాలని, నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకువచ్చి శక్తివంతమైన ఉద్యమ శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని, ఎస్సీ వర్గీకరణ సాధించడంతో పాటు పేద, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాటాలు కొనసాగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎలగందుల బిక్షపతి మాదిగ, మండల ఇన్‌చార్జి తర్రె శంకరయ్య మాదిగ, ఆవునూరి రాజ మాదిగ, లింగంపల్లి అర్జున్ మాదిగ, లింగంపల్లి శంకరయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నేరళ్ల సురేష్ మాదిగతో పాటు అక్కినపల్లి రాజేందర్, నేరాల నరసయ్య మాదిగ, డ్రైవర్ రాజయ్య మాదిగ, వర కుమార్ రాజు, లింగంపల్లి పోచయ్య, గుడిసె నరసయ్య, లింగంపల్లి లక్ష్మణ్, లింగంపల్లి రాజు, లింగంపల్లి ముత్తం, లింగంపల్లి సామయ్య, లింగంపల్లి రవి మాదిగ, నేరాల బాబు, నేరాల శేఖర్, లింగంపల్లి జలంధర్, లింగంపల్లి విజయ్, లింగంపల్లి దేవరాజు, లింగంపల్లి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత పెద్ది విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరం

▶▶ బిఆర్ఎస్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్...

▶▶ అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరు...



**నెక్కొండ, నేటిధాత్రి:** నర్సంపేట లోని మెడికల్ కాలేజీ సమీపంలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కూల్చివేయడంతో బిఆర్ఎస్ శ్రేణులను ముందస్తు అరెస్టుతో పలు పోలీస్ స్టేషన్ లకు తరలించారు. నెక్కొండ మండలంలోని బిఆర్ఎస్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్ ను ముందస్తు అరెస్టు చేయడంతో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ సందర్భంగా కొమ్ము రమేష్ యాదవ్ మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించడం కాంగ్రెస్ పతనానికి శాసనమని పెద్ది విగ్రహాన్ని కూల్చివేయడం తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో మనోవేదనకు గురయ్యారని తెలంగాణ కోసం నాడు తెలంగాణ ఉద్యమాన్ని ఎంత ఉధృతం చేసాము నేడు పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అతి త్వరలో ఏర్పాటు చేయకుంటే మరో తెలంగాణ ఉద్యమం కాంగ్రెస్ పార్టీ చవిచూస్తుందని ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు.

## రైస్ మిల్లుల బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

▶▶ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు...



**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో బి సెక్షన్ పర్యవేక్షకులు మధుసూదన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకర్ లతో కలిసి సంబంధిత మండలాల తహసిల్దార్లు, జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వసూలు చేసే అంశంపై సమావేశం నిర్వహించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్‌లోని నిబంధనలు, బకాయిల వసూళ్లకు అనుసరించవలసిన విధివిధానాలు, మిల్లుల వారీగా పెండింగ్ లో ఉన్న బకాయిల మొత్తాలపై రికన్సిలియేషన్, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి రావలసిన బకాయిలను పూర్తి స్థాయిలో గుర్తించి, సంబంధిత రికార్డులను సరి చూసి, నిబంధనల ప్రకారం వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కోర్టు కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు, పెండింగ్ అంశాలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు మానుకోవాలి.

▶▶ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్‌కల్ మండలం మెటల్‌కుంట గ్రామంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై దుష్ప్రచారం చేస్తున్న ఆరోపణలు నిరాధారమని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మండిపడ్డారు. ఇతర పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు మానుకోవాలని కారిక్రమంలో హితవు పలికారు. గత ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి చట్టబద్ధత కల్పించకపోవడం వల్లే ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. పథకాలను నిలిపివేస్తున్నారంటూ దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. తదనంతరం మహిళా కాంగ్రెస్ ను సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కారిక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు పూలమ్మ, ఇందిరమ్మ, బుజ్జమ్మ, బేగం, శశికళ, సత్యమ్మ, మధుర వేణి, ఆశమ్మ, శివమ్మ, భీమమ్మ, రషీద, శేషమ్మ, తదితరులు పాలుగొన్నారు.

## విలేఖరి పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

▶▶ ప్రజాసంఘాల నాయకుల డిమాండ్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** దళిత విలేకర్ ఆర్.బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్,, సామాజిక ఉద్యమకారుడు ఎలుకటి రాజయ్య మాదిగ లు డిమాండ్ చేసారు.
భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విలేఖరి పుల్ల రవితేజని కలిసి పరామర్శించడం జరిగింది..
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత విలేకరి ని అతని ఇంటికి వెళ్లి తీవ్రంగా కొట్టడం వల్ల స్పృహ తప్పిపోయి కింద పడగ చనిపోయినాడు అని అనుకుని అక్కడే నిశ్చేష్టురాలై ఉన్న రవితేజ భార్య పై కనీసం మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి నోరు మూసి గొంతు నొక్కే ప్రయత్నం చేశారు.. ఇంత నాగరికత అభివృద్ధి చెందుతున్న ఈ ప్రస్తుత రోజుల్లో కులం అహంకారం చూసుకుని ఒక మాదిగ పత్రిక విలేకరిపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే తన అనుచరలైన ముక్కిరాల మధువంశీ నటరాజ్ బొజ్జం వేణు మరో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు తీవ్ర మైన దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసు హత్యాయత్నం కేసు నమోదు చేయాలి రిమాండ్ చేయాలనీ డిమాండ్ చేసారు...లేనియెడల కలిసి వచ్చిన అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు... భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు... కులం కోణంలో ఆలోచించి ఎమ్మెల్యే ఏమైనా కేసు ని నీరు గార్చే ప్రయత్నం చేస్తే మాదిగల దెబ్బ ఏంటో రుచి చూపిస్తామని హెచ్చరించారు.... ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు రేణుకుంట్ల మహేష్ పుల్ల సతీష్ మాదిగ శీలపాక హరీష్ డిఎస్పి నాయకులు బండారి దశరథం మంద ప్రవీణ్ మల్యాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సిఐటియు నూతన కమిటీ ఎన్నిక.



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ క్యాతనపల్లి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కాసర్ల రాజలింగు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఉపాధ్యక్షులు అలవాల సంజీవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్. వెంకటస్వామి, అధ్యక్షులుగా మారపల్లి మహేందర్, కార్యదర్శిగా గడ్డం రమేష్, ట్రెజరర్‌గా కాసర్ల కుమార్ ఎన్నికయ్యారు. సహాయ అధ్యక్షులుగా వి.కుమార్, మెరుగు శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా చిప్పకుర్తి రవి, మల్లారపు సుధాకర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కాసర్ల తిరుపతి, బచ్చలి రవి, ఆఇల్లా రమేష్, ఆఇల్లా రాజం, చిప్పకుర్తి రాజు, మారపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి మల్లేష్, ఇప్ప వెంకటి, మెరుగు విష్ణుతో పాటు మద్దెల లక్ష్మి, వేముల లక్ష్మి కొనసాగనున్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని నూతన కమిటీ నాయకులు తెలిపారు.

## మహిళల అభివృద్ధిదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



▶▶ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్...


**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ హాజరైనారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసమే నిరంతరం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని వారు అన్నారు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధర్నా చేస్తూ కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేశారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ ఆపిందని వారు ఆరోపించారు కానీ ఎవరో కొంతమంది వ్యక్తులు హైకోర్టులో ఈ పథకాలపై పిటిషన్ వేయడం జరిగింది ప్రభుత్వం తరఫున న్యాయవాదులు వాదించి కేసు గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఈ పథకాలను ఆపింది అనడానికి వారికి సిగ్గుండాలి అని వారు అన్నారు మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల కరెంటు ఫ్రీ మహిళలకు పెట్రోల్ బంకులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మహిళలకు కుట్టు మిషన్లు ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరు మీదే కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది మహిళల యొక్క సంక్షేమ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు కౌన్సిలర్ సహదేవ్ శ్రీనివాసు శారద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలతి మహేష్ గురజాల రవి బౌత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి వినతి పత్రం.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో. బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి విన్నుత రీతిలో వినతిపత్రం అందజేసిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు. రాజు యువ వికాస్ పథకం ఎక్కడ ఉందని. 2026– 27. బడ్జెట్లో రాజీవ్ యువ వికాస్ కోసం 580 కోట్లు పెట్టిన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపిస్తూ. ముఖ్యంగా. ఎస్టి యువతకు యువ వికాస్ బడ్జెట్లో 13 కోట్లు కేటాయించి. మోసం చేశారని రాజ. యువతకు కూడా వికాస్ బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించి వారినీ నట్టేట ముంచి మోసం చేశారని. సద్భావన దినోత్సవం అంటే నిజాయితీ గల రోజు అని. ఆ రోజైనా నిజాయితీగా ఉండి రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని. అలాగే 2025 మార్చి నెలలో దరఖాస్తు ప్రారంభించిన ప్రభుత్వం నెలరోజులపాటు దరఖాస్తులు స్వీకరించి ఎంపీడీవో. బ్యాంకు అధికారుల పనిని కూడా వ్యర్థం చేశారని. క్యాస్ట్. ఇన్కమ్. రెసిడెన్సి. ఇతర జిరాక్స్ పేరిట 16 లక్షల అప్లికేషన్ చేసిన యువత జేబులో నుండి సుమారు 50 కోట్ల నష్టం చేశారని. జెన్ జీ ని కేంద్ర విద్యా శాఖ మంత్రిని చేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు బందు చేయాలని యువతకిచ్చిన హామీల నెరవేర్చాలని. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం లోని పెద్దలు రాజు యువ వికాస్ అమలు చేశాకే రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర నివాళులు అర్పించాలని. రానున్న రోజుల్లో యువతకి చేసిన అన్యాయాన్ని కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలను మేనిఫెస్టోతో సహా చూపిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి గుండెను తట్టి బిఆర్ఎస్ యువత లేపుతాదని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ జయంతి సద్భావన దినోత్సవం రోజున వికాస్ అమలు చేసిన తర్వాతనే నివాళులు అర్పించాలని లేనియెడల తెలంగాణ యువతకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో. నేరెళ్ల అనిల్ గౌడ్. ఎగుర్ల కనకరాజు. అశీకారపు మహేందర్. నమిలికొండ అనిల్. గుడిసెల బాబు. మామిడాల విజయ్. ఉమా శంకర్. గుర్రం శ్రీకాంత్. రడం అనిల్ యువత తదితరులు పాల్గొన్నారు

## కోదాడ గాంధీ పార్క్‌ను పునరుద్ధరించండి..




### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పిల్లలతో కలిసి నవీన్ విజ్ఞప్తి

**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలోని గాంధీ పార్కులో చిన్న పిల్లల ఆటవస్తువులు పాడైపోయాయని, వాటిని తక్షణమే పునరుద్ధరించాలని స్థానికులు యాద నవీన్ కోరారు. ఆయన తన పిల్లలు యాద షణ్ముక్, శ్రీజ లతో కలిసి మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్క్ లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పలు ఆట వస్తువులు కాలం చెల్లి, విరిగిపోయి నిరుపయోగంగా మారాయని తెలిపారు, దీనివల్ల సాయంత్రం పార్కుకు వచ్చి చిన్నారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు, వారి మానసిక ఉల్లాసం కోసం పట్టణంలోని గాంధీ పార్కును అభివృద్ధి చేసి పాడైన ఆట వస్తువుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమస్యను పరిశీలిస్తామని త్వరలోనే పార్కును మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నవీన్ తెలిపారు.

## తంగళ్ళపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్.

▶▶ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న బలుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అని. తెలంగాణ సామ్రాజ్య వీరుడు అని. మన ఆశయాలకు ఆద్యం పోసి. గోల్కొండ కోట గురించి పోరాడి సాధించిన వీరుడు అని. అలాగే 20 కోట్లలను జయించి సాధించిన వీరుడని పాపన్న ఆశయాలను మనమందరం నెరవేర్చుదామని. ఈరోజు జరిగే పాపన్న విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా మండల వ్యాప్తంగా గౌడ సంఘం నాయకులు గౌడ కులస్తులు అందరూ తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని మల్లేశం గౌడ్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహా గౌడ్. కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రామా గౌడ్. సుద్దాల కర్ణాకర్. మల్యాల వెంకటేశం. సుద్దాల దేవయ్య. కొండయ్య. బండి తిరుపతి. రంగు ప్రసాద్. వంగ సుధాకర్. గోపాల్. కొండన్నపేట రాజయ్య. ఆంజనేయులు. నేరెళ్ల వెంకటేశం. దేవయ్య. ప్రసాద్. శ్రీనివాస్. లింగయ్య. జగన్. కిషన్. రాజ నర్సు. గౌడ సంఘం నాయకులు గౌడ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

▶▶ బహుజన రాజ్య స్థాపన చేసిన మహావీరుడు...

▶▶ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బహుజన రాజ్య స్థాపన, సామాజిక న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.
సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. 17వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలు, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యంగా పోరాడారని కొనియాడారు. సాధారణ గౌడ కుటుంబంలో జన్మించిన ఆయన తన ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమతో సామాన్య ప్రజలను ఏకం చేసి బలమైన సైన్యాన్ని నిర్మించారని తెలిపారు. కొద్దిమంది అనుచరులతో ప్రారంభమైన ఆయన పోరాటం వేలాది మంది వీరులతో కూడిన శక్తివంతమైన ఉద్యమంగా మారిందని, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన ఆయన సాహసం, పట్టుదల, నాయకత్వ పటిమ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని అన్నారు. సామాజిక సమానత్వం కోసం మహనీయుడి పోరాటం సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, అవకాశాలు లభించాలనే లక్ష్యంతో పాపన్న గౌడ్ చేసిన పోరాటం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గౌడ సంఘం, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎల్లమ్మ దేవాలయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ధైర్యం, ఆత్మగౌరవం వంటి విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను తెలుసుకోవాలని, ఆయన పోరాట పటిమ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయన సేవలు, పోరాటాలకు తగిన గౌరవాన్ని అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించేందుకు, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇటువంటి అధికారిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎక్సైజ్ ఈ ఎస్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, ప్రభాకర్ కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి తక్షణ స్పందన అంజయ్య నగర్‌లో దోమల నివారణ స్ప్రేయింగ్ ప్రారంభం

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** ప్రజావాణి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే స్పందించారు. అంజయ్య నగర్ డివిజన్‌లో తీవ్రమైన దోమల సమస్య పరిష్కారానికి ఎంటమాలజీ శాఖ అధికారులు దోమల నివారణ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. డివిజన్‌లో పెరిగిపోయిన దోమల నివారణపై డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, అడిషనల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేశారు. దీనిపై వేగంగా స్పందించిన అధికారులు, వెంటనే ఎంటమాలజీ సిబ్బందిని రంగంలోకి దించి అంజయ్య నగర్‌లోని వీధుల్లో స్ప్రేయింగ్ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ఇతర కాలనీలు, బస్తీలలో కూడా దశలవారీగా స్ప్రేయింగ్ నిర్వహిస్తామని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యపై వెంటనే స్పందించి నివారణ



చర్యలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, అడిషనల్ కమిషనర్ మరియు ఎంటమాలజీ అధికారులకు ఆంజనేయులు సాగర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమానికి నాగుర్ల వెంకటేశ్వర్లకు ఆహ్వానం



**నడికూడ, నేటధాత్రి:** మండలంలోని చర్లపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మీ సమేత భువనేశ్వర స్వామి, బొడ్రాయి,పోచమ్మ, పోతరాజు,మారెమ్మతల్లి, మానసాదేవి (నాగదేవత) ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లను గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు. శ్రావణ శుద్ధ నవమి నుంచి శ్రావణ శుద్ధ ఏకాదశి వరకు,ఈ నెల 23వ తేదీ ఆదివారం వరకు ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిరెడ్డి,వార్డు సభ్యులు దేవేందర్, కిషన్,యెకేష్,రాకేష్, కుమార్, సంపత్, తిరుపతి,బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు రామ్ తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులలో వేగం పెంచాలి: కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించారు. రూ. 26 కోట్ల అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంటున్న 100 పడకల ఆసుపత్రి, రూ.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయం భవనం, రూ. 8 కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మరియు డివిజన్ కార్యాలయ నిర్మాణం పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పరిశీలన: రూ. 26 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. వైద్య సేవలు త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టు అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ భవనం: రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయ భవన పనులను పరిశీలించి, పనుల్లో పురోగతిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మరియు డివిజన్ కార్యాలయం: రూ. 8 కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మరియు డివిజన్ కార్యాలయాల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు ఎలాంటి నిధుల కొరతలేదని నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## ▸▸కొడిమ్యాల తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**జగిత్యాల/కొడిమ్యాల, నేటిధాత్రి:** మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, సాదా బైనామా, మీసేవ ఫైల్స్ లను పరిశీలించి పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కొడిమ్యాల తహసీల్దార్ నరేష్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు టీయూడబ్ల్యూజే హెచ్-143 నిరంతర కృషి

## ▸▸పెండింగ్ లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించాలి...

## ▸▸అర్హులైన జర్నలిస్టులకు నివేషణ స్థలాల కోసం ఉద్యమం...

## ▸▸హెల్త్ కార్డులను వెంటనే అందించాలి...

## ▸▸జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా.....



**సిరిసిల్ల, నేటిధాత్రి:** జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం, స్వేచ్ఛ పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే హెచ్-143 నిరంతరం పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. అల్లం నారాయణ, మారుతి సాగర్‌ల సారథ్యంలో సిరిసిల్ల పట్టణంలో మంగళవారం నిర్వహించిన యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు నివేశన స్థలాలు, హెల్త్ కార్డులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ కారణాల చేత అసువులు బాసిన జర్నలిస్టు ల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా ఆర్థిక సహాయం, పెన్షన్ అందించే కార్యక్రమంలో సంఘం ముందుండి పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ టీయూడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షుడిగా పరకాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా రఘువీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను జిల్లా కమిటీ, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. యూనియన్ బలోపేతంతో పాటు సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ఐక్యంగా పరిష్కరించేందుకు ముందుండి పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్ కుమార్, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సామల గట్టు, కోశాధికారి సయ్యద్ ఖలీమ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సల్మాన్, మల్లికార్జున్, దారం కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు కంటాల విజయ్, మాజీ పట్టణ అధ్యక్షుడు రామనాథం సీనియర్ పాత్రికేయులు చిలుక సత్యనారాయణ, నాగరాజు, బి. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, భాస్కర్, రఫీ, అస్లాం లతో పాటు జిల్లా నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కండేయ యువజన సంఘం నూతన కార్యవర్గం



**రాయికల్, నేటిధాత్రి:** రాయికల్ మండల్ లో భూపతిపూర్ లో మార్కండేయ యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కట్టెకోల రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు జక్కుల సతీష్, కోశాధికారి బొగ రాజు, కార్యదర్శి కట్కం లోకేష్, సంయుక్త కార్యదర్శి వాసాల రంజిత్ మరియు గౌరవ సలహాదారులుగా జక్కుల రాజేంద్ర ప్రసాద్, వాసాల నరహరి, కట్కం సతీష్, వాసాల మహేష్, జక్కుల సాగర్, బోగ రాజశేఖర్, బండి రాజేందర్ లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మార్కండేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలూరు ప్రాథమిక పాఠశాలలో »AXL ల్యాబ్' ప్రారంభం



**రాయికల్, నేటిధాత్రి:** స్థలం: ప్రాథమిక పాఠశాల, ఆలూరు, రాయికల్ మండలం జిల్లా విద్యాశాఖాధికారి (DEO) శ్రీ రాము AMO చంద్రశేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ నల్లాల స్వామి, మరియు ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి కలిసి ఆలూరు ప్రాథమిక పాఠశాలలో »AXL ల్యాబ్'ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజూా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (AI) ద్వారా విద్యాబోధన అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు ఎంతో ఆనందంగా, సులువుగా తెలుగు, ఇంగ్లీష్ మరియు గణితాంశాలలో వేగంగా నైపుణ్యాలు సాధిస్తున్నారని కొనియాడారు. అనంతరం DEO మరియు AMO శ్రీ చంద్రశేఖర్ రెడ్డి తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల అభ్యసన ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (MEO) – రాఘవులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు – సతీష్ AAPC చైర్మన్ – శ్రీ విజయ పాఠశాల విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ – చిలుక సంజీవ్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు – నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సునీత, సాయికృష్ణ, రమేష్ రెడ్డి, రాజేశం , మానస మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల లో విప్లవ వీరుడు సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**రాయికల్, నేటిధాత్రి:** మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. గౌడ సంఘ సభ్యులందరూ పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పాపన్న గౌడ్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్ మాట్లాడుతూ అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన చూపిన పోరాట పటిమ ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని ఆయన అన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి రెడ్డి, ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ ,మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్, నాయకులు మైపతి రెడ్డి, కంటే విష్ణు, కొల్లూరు వేణు, కోడిపెల్లి స్వామి రెడ్డి, గౌడ సంఘం ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్, గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డి పల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**కొండపాక, నేటిధాత్రి:** సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రం లోని అంకిరెడ్డిపల్లి గ్రామ లో మంగళవారం రోజు బహుజన వీరుడు గీతా కార్మికుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి పురస్కరించుకొని గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా యువజన అధ్యక్షులు ఆకల ప్రదీప్ గౌడ్, గ్రామ కుల సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్, సొసైటీ అధ్యక్షులు తాళ్లపల్లి మురలీ గౌడ్, మండల కమిటీ సభ్యులు తాళ్లపల్లి రాజు గౌడ్, నర్సింలు గౌడ్ సంఘం సభ్యులు చెన్న సత్తయ్య, శిఖ బాబు, చెన్న రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**నడికూడ, నేటిధాత్రి:** మండల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని ధైర్యంగా ఎదిరించి,గోల్కొండ కోటపై స్వరాజ్య జెండాను ఎగురవేసిన వీరయోధుడు, ప్రజా నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన వీరత్వం,పోరాట స్ఫూర్తి,ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషి నేటి తరానికే కాదు,భావితరాలకు కూడా స్ఫూర్తిదాయకం ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో వరికోల్ గౌడ సంఘం కుల పెద్దమనిషి పోశాల సమ్మయ్య గౌడ్,తాళ్ల పెల్లి హరికృష్ణ గౌడ్,తాళ్లపల్లి ముందయ్య గౌడ్,పోశాల సుదర్శన్ గౌడ్,పోశాల రాజు గౌడ్,రాజేందర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, తాళ్లపల్లి రఘుపతి గౌడ్, ఓల్లాల మల్లయ్య గౌడ్,గౌడ సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# సిరిసిల్ల ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండాలి



## బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్..

**సిరిసిల్ల, నేటిధాత్రి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కేటీఆర్ సిరిసిల్ల ప్రజలకు అందుబాటులో ఉండాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, కేటీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. 2023 ఎన్నికల సమయంలో వారానికి రెండు రోజులు సిరిసిల్లలో బస చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత



**రాయికల్, నేటిధాత్రి:** మండలంలోని ఒడ్డెర కాలనీ అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ సౌకర్యం లేదని తెలుసుకున్న గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు సూర మాధురి–మురళి దంపతులు స్వచ్ఛందంగా ఫ్యాన్ అందజేశారు. చిన్నారుల ఇబ్బందులను గమనించి ఆయన ఫ్యాన్ కొని ఇవ్వడంతో అంగన్వాడీ టీచర్లు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన చేసిన సేవకు గుర్తుగా చిన్న సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు రోజా–గణేష్ దంపతులు 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సహాయాలు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాస్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి అమీర్, అంగన్వాడీ టీచర్ బియ్యాని సుజాత, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నవ్య శ్రీ స్కూల్ చైర్మన్ నరసమ్మ, వార్డు సభ్యులు వెంకటి, లక్ష్మీనారాయణ, వెంకమ్మ, ఆయమ్మ, తదితరులు పాల్గొన్నారు

# దళిత బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్



**నర్సంపేట, నేటిధాత్రి:** అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా, తొలి దళిత బహుజన పోరాట యోధుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అదనపు కలెక్టర్లు గణేష్, సంధ్యారాణి, డీసీడీఓ పుష్పలత, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసి, సామాజిక సమానత్వం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వీరోచితంగా పోరాడారని అన్నారు. బహుజనుల ముద్దుబిడ్డగా, గోల్కొండ కోటను పాలించిన రాజుగా పాపన్న గౌడ్ కీర్తి గడించారని కొనియాడారు. గౌడుల కీర్తిని చరిత్రలో నిలిపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరాలు ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గొప్పగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దెల సాంబయ్య గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, పెరుమాండ్ల శ్రీరామ్ గౌడ్, బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, వేముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

## ▸▸గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** అణగారిన వర్గాల మధ్య నుంచి ఎదిగి, వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరైనారు అనంతరం మాట్లాడుతూ సుమారు మూడున్నర శతాబ్దాల క్రితవే సామాజిక అసమానతలు, దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడి గోల్కొండ కోటనే సాధీనం చేసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక వ్యక్తి మాత్రమే కాదు.. ఒక చారిత్రక తిరుగుబాటు. సామాన్యుడి నుంచి నాయకుడిగా, యోధుడిగా, పాలకుడిగా ఎదిగి తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసిన ప్రజా వీరుడు. సర్వాయి పాపన్న జీవితం తెలంగాణ సామాజిక చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం. సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన చిన్నతనం నుంచే గ్రామీణ సమాజంలోని అసమానతలను, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను, దోపిడీని గమనించారు. ఆ కాలంలో సామాజిక స్థాయి, కులం, వృత్తి, ఆర్థిక పరిస్థితులు వ్యక్తి జీవితాన్ని నిర్ణయించే పరిస్థితులు ఉండేవి. భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లు వంటి స్థానిక అధికార కేంద్రాల ఆధిపత్యం సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపేది. ఈ పరిస్థితులను చూసిన పాపన్నలో తిరుగుబాటు భావం బలపడింది. వివిధ సామాజిక వర్గాల ప్రజలను సమీకరించి ఒక శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించాడు. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, మీర్ సాహెబ్ వంటి వివిధ సామాజిక వర్గాలకు చెందిన సహచరులు ఆయనతో కలిసి నడిచినట్లు చారిత్రక, జానపద ప్రస్తావనలు ఉన్నాయి. అనంతరం యుద్ధం చేసి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని అక్కడి నుండి పరిపాలన కొనసాగించిన గొప్ప నాయకుడు సర్వాయి పాపన్న అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు గాజర్ల అశోక్ గౌడ సంఘ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం దందాపై పోలీసుల కొరడా.. లారీతో సహా బియ్యం పట్టివేత.

## ▸▸సుమారు 31 టన్నుల స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగింత...



**కోదాడ, నేటిధాత్రి:** లింగాల గ్రామం నుండి గుజరాత్ కు తరలిస్తు ఎలాంటి అనుమతి లేకుండా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న లారీ నెంబర్ ఏపీ-39-యు-2999 ఆగస్టు 15న రాత్రి 08 గంటల సమయంలో నల్లబండ గూడెం గ్రామా శివారులో రామాపురం క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో లారీలో సుమారు 600 బస్తాలతో పిడిఎస్ బియ్యం సుమారుగా (31) టన్నులు తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని స్వాదినం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని కోదాడ సివిల్ సప్లయి అధికారులకు అప్పగించారు. మంగళవారం లారీ డ్రైవరు, క్లీనరు, లారీ ఓనరు వారికి సహకరించిన వ్యక్తిని మొత్తం నలుగురిని కోర్టులో హాజరు పరిచినట్లు కోదాడ రూరల్ ఎస్సై ఎస్కే.యాకుబ్ ప్రకటనలో తెలిపారు.

# గిరిజన భవన్‌లో తీజ్ ఉత్సవాలు ప్రారంభం..

## 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న బంజారా సంస్కృతి సంబరాలు.



**హనుమకొండ, నేటిధాత్రి:** బంజారా మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన తీజ్ పండుగ ఉత్సవాలు హనుమకొండలోని గిరిజన భవన్ లో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు 9 రోజుల పాటు (ఆగస్టు 18 నుండి 27 వరకు) అంగరంగ వైభవంగా జరగనున్నాయి. మొదటి రోజు గోధుమలు నానబెట్టే కార్యక్రమం తీజ్ పండుగలో భాగంగా మొదటి రోజు గోధుమలు నానబెట్టే కార్యక్రమాన్ని యువతులు, మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. సంప్రదాయ బంజారా వస్త్రధారణలో వచ్చిన మహిళలు పూజలు చేసి, పాటలు పాడుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నృత్యాలతో హోరెత్తిన గిరిజన భవన్.. మొదటి రోజు వేడుకలు అంబరాన్ని అంటాయి. మహిళలు, యువతులు బృందాలుగా ఏర్పడి బంజారా సంప్రదాయ నృత్యాలు చేస్తూ గిరిజన భవన్ ప్రాంగణాన్ని కళకళలాడించారు. వారి రంగురంగుల లంగా–చోళీలు, నగలు బంజారా సాంప్రదాయానికి నిలువెత్తు దర్శనంగా నిలిచాయి. తీజ్ పండుగ సందర్భంగా వచ్చే 9 రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, గ్రేటర్ వరంగల్ తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు డా. చందు, సాంబయ్య, వినోద్, మీడియా ఇంచార్జి బాలాజీ నాయక్ , బిక్షపతి, రవీందర్, రాజు నాయక్, రాజు, కిషోర్, మురళి, మోహన్, నరసింహ,భద్ర, బంజారా మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**హనుమకొండ, నేటిధాత్రి:** విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పేరం గోపికృష్ణ ఆరోపించారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని నియమించి, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహం ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని గోపికృష్ణ హెచ్చరించారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, నేటిధాత్రి:** పేదింటి ఆడపిల్ల పెండ్లికి ఆసరాగా ఉండాలని కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేశారు. వీటిని రద్దు చేస్తే ఊరుకోం అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పథకాలను కొనసాగించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలపై వేధింపులు, అత్యాచారాలు జరిగితే కఠిన శిక్షలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్నామని అన్నారు. బాలికలు చదువుకునేందుకు గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేశాం అని గుర్తు చేశారు. ఇంట్లో ఉన్న అందరికి పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ నమ్మి ప్రజలు ఓటు వేశారు. కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రభుత్వం నిలిపి వేసింది. చనిపోయిన రైతులకు బీమా రాకుండా ప్రీమియం కట్టలేదు. రైతు చనిపోతే కుటుంబం రోడ్డును పడే పరిస్థితి ఏర్పడింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అమలు చేయకూడదని కోర్టు కేసు సాకుగా చూపిస్తున్నారు. ప్రభుత్వం న్యాయపరంగా ముందుకు వెళ్లడంలో నిర్లక్ష్యం వహించారు. ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తది అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెహమాన్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్, లక్ష్మయ్య, గణేశ్, రవికిషన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఖలీమ్, నరేందర్, శ్రీను నాయక్ , సిద్ధిఖీ, జహంగీర్, శ్రీశైలం, కార్పొరేటర్లు జ్యోతి, లక్ష్మి, కుర్వ సత్యం, హైందవి, మీరా బాయి, మధుమోహన్, నవకాంత్, ఈశ్వరయ్య, శరత్ రెడ్డి పాల్గొన్నారు.



నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# రోజూ ఖర్జూరం తింటే జరిగేదేంటి?



ఖర్జూరాన్ని సహజంగా డ్రై ఫ్రూట్స్ లో భాగంగా తీసుకుంటారు. తీపి రుచిని కలిగిన కారణంగా దీన్ని తినడానికి అందరూ ఇష్టపడతారు. వీటిలో పోషకాలు, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉన్న కారణంగా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. అయితే ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడమే తప్ప రోజూ తినేవారు తక్కువగానే ఉంటారు. ప్రతిరోజూ ఖర్జూరాలను తినడం వల్ల కింది ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.

### పోషకాలకు పవర్ హౌస్..

ఖర్జూరాలలో విటమిన్-బి, కె సమృద్ధిగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, రాగి వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఫైబర్‌తో సహా బోలెడు పోషకాలు ఇందులో ఉంటాయి. ఖర్జూరాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలను సులువుగా భర్తీ చేయవచ్చు.

### ఎనర్జీ బూస్టర్..

ఖర్జూరాలు గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లతో సహా వివిధ చక్కెరలతో నిండి ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పగటిపూట తక్షణ శక్తి అవసరమయ్యే వ్యక్తులకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలకంటే ఖర్జూరాలు ది బెస్ట్ ఎంపిక. ఖర్జూరాలలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి, ఇది చక్కెర గ్రహించే సామర్థ్యాన్ని నియంత్రిస్తుంది. శరీరంలో అకస్మాత్తుగా చక్కెర స్థాయి పెరగడం, తగ్గడం జరగదు.

### ఎముకల ఆరోగ్యం..

ఖర్జూరంలో భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి, ఇవన్నీ ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలు ఏర్పడటమే కాకుండా బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

ఫైబర్ కంటెంట్ మెరుగ్గా ఉన్న కారణంగా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను చురుగ్గా ఉంచడం ద్వారా మలబద్ధకాన్ని నివారించడంలోనూ, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోటాకు మద్దతు ఇవ్వడంలోనూ సహాయపడుతుంది. వీటిని రోజూ తింటే పోషకాల గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో వ్యర్థాలు తొలగిస్తుంది.

### యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్..

శరీర కణాలకు నష్టం చేకూర్చే ఫ్రీ రాడికల్స్ తో పోరాడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఖర్జూరంలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

### గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది..

ఖర్జూరాలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఈ కారణంగా రక్తపోటును నియంత్రించడంలో ఇవి సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొటాషియం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కృత్రిమ చక్కెరలకు ప్రత్యామ్నాయం..

సహజ చక్కెరలు కలిగి ఉన్న కారణంగా ఖర్జూరాలు శుద్ధి చేసిన చక్కెరలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ఖర్జూరంలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రిస్తాయి. కృత్రిమ చక్కెరలకు బదులుగా వివిధ తీపి ఆహారాల తయారీలో ఖర్జూరాలను ఉపయోగించవచ్చు.

(గమనిక: ఇది ఆరోగ్య నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న అంశాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్యం గురించి ఏవైనా సందేహాలుంటే వైద్యులను సంప్రదించడంల మంచిది.


# 2024లో అత్యుత్తమ ఆహారం ఇదే..!



గ్రీస్, ఇటలీ, క్రొయేషియా, టర్కీ, స్పెయిన్, మొరాకో సహా మధ్యతరహా ప్రాంత వాసులు అనుసరించే ఆహార పద్ధతులు ఎంతో ఆరోగ్యకరంగా, పోషకాల గనిగా రుచికరంగా ఉంటాయనే పేరుంది. అందుకే వరుసగా ఏడోసారి మధ్యధరా తరహా ఆహారం 2024లో అత్యంత ఆరోగ్యకరమైన ఆహారంగా నిపుణుల ప్యానెల్ ఏడో సారి ఎంపిక చేసిందని యూఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ వెల్లడించింది.

మధ్యధరా ప్రాంతంలో భిన్న ఆహారాలను ప్రజలు తీసుకుంటుండగా ప్రధానంగా హెూల్ గ్రెయిన్స్, బీన్స్, నట్స్, ఎక్స్ట్రా వర్జిన్ ఆయిల్ నుంచి చేసే అసంతృప్త కొవ్వులు, సీఫడ్ వంటి ఆహారాన్ని అధికంగా తీసుకుంటారు. మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. మధ్యధరా తరహా ఆహారంతో హృద్రోగ ముప్పు, టైప్ 2 మధుమేహ ముప్పు తగ్గి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దీర్ఘాయువు సాధ్యమవుతుందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మధ్యధరా తరహా ఆహారంలో ప్లేట్‌లో పలు రకాల ఆహార పదార్థాలను వడ్డించి ఆరగిస్తారు. వారానికి రెండుసార్లు సీఫుడ్ తీసుకుంటారు. పౌల్ట్రీ, ఎగ్స్, వెన్న, యోగర్ట్ మితంగా తీసుకుంటారు. రెడ్ మీట్, స్వీట్లు అరుదుగా తింటారు. అప్పుడప్పుడూ రెడ్ వైన్ తీసుకుంటారు. సోడియం, షుగర్, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలను బాగా తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులను అధికంగా తీసుకుంటారు.

# వాకింగ్ చేస్తున్నారా ..
# ఈ 5 తప్పులు చేయకండి..!



వాకింగ్ చాలా సులువుగా ఎవరైనా చేయగలిగే వ్యాయామం. దీన్ని కార్డియో వ్యాయామాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీర్ఘకాలం వాకింగ్ చేసేవారిలో అధిక బరువు, రక్తపోటు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. కానీ చాలామందికి వాకింగ్ రూల్స్ తెలియవు. నడుస్తున్నాం కదా.. ఆరోగ్యంగా ఉంటాంలే అనే అపోహలో ఉంటారు. కానీ వాకింగ్ చేసే చాలామందికి తెలియని విషయాలున్నాయి. తమకు తెలియకుండానే 5 పొరపాట్లు చేస్తుంటారు. వీటి కారణంగా చాలా నష్టాలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంతకీ వాకింగ్ చేసేటప్పుడు చేయకూడని పొరపాట్లేమిటో తెలుసుకుంటే..

### నడిచే స్థలం.. సమయం

వాకింగ్ కు మంచి స్థలం, సమయం ముఖ్యం. పార్క్ లు, ఇంటి బయట తోట, పచ్చని వాతావరణం, సహజ కాంతి ఉండే ప్రదేశాలలో వాకింగ్ చెయ్యాలి. నగరాల్లో నివసించేవారు సూర్యుడు ఉదయించాక వాకింగ్ చేయడం మంచిది. 7గంటల లోపు వాతావరణంలో కాలుష్యం స్థాయిలు ఎక్కువ ఉంటాయట.

### సౌకర్యం

వాకింగ్ షూస్, దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బరువు లేని షూస్, నడవడానికి సౌకర్యవంతమైన దుస్తులు ఎంపిక చేసుకోవాలి. కాళ్లకు సపోర్ట్ గా, అరికాళ్లు వంగడానికి సౌకర్యవంతంగా ఉన్న షూస్ ఎంచుకోవాలి.

### వాకింగ్ ముందు.. తరువాత..

నేరుగా వాకింగ్ కు వెళ్లకూడదు. నడకకు 15-20 నిమిషాల ముందు నీరు త్రాగాలి. నడుస్తూ నీళ్లు తాగకూడదు. దీనివల్ల శరీరంలో నీరు, లవణాల బ్యాలెన్స్ తప్పుతుంది. నడకకు ముందు వార్మప్, నడిచిన తరువాత వార్మౌట్ కావాలి. శరీరాన్ని రిలాక్స్ చేసుకోవాలి. దీనివల్ల కండరాల నొప్పులు, ఎముకల సమస్యలు నివారించవచ్చు.

### ఎలా నడవాలంటే..

సరైన భంగిమలో నడవకపోతే మోకాళ్లు, చీలమండల నొప్పులు సులభంగా వస్తాయి. వెన్ను నిటారుగా, గడ్డంపైకి లేపి స్ట్రైట్ గా నడవాలి. భుజాలు వంచి ఎప్పుడూ నడవకూడదు. ఇలా చేస్తే ఊపిరితిత్తులలో గాలి ప్రవాహం మందగిస్తుంది. ఇది వాకింగ్ చేసేటప్పుడు తొందరగా అలసిపోయేలా చేస్తుంది.

### వేగం

వేగంగా వాకింగ్ చేసేటప్పుడు చిన్నచిన్న అంగలు వేస్తూ వేగంగా నడవాలి. అదే మెల్లిగా వాకింగ్ చేసేటప్పుడు పెద్ద అంగలు వేస్తూ నడిచినా ఏమీ కాదు. లేకపోతే మోకాళ్ల మీద ప్రభావం పడి సమస్యలు వస్తాయి.

(గమనిక: ఇది ఫిట్నెస్ నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న కథనాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్య సమస్యలేమైనా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది





# సెలబ్రిటీలు ఫాలో అయ్యే ట్రిక్ ఇది

## భోజనం తరువాత ఈ ఒక్క పని చేస్తే..!

సెలబ్రిటీలను చూసినప్పుడల్లా వారి శరీర సౌష్టవం విషయంలో ఆశ్చర్యపోతుంటాం. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో ఇది మరికాస్త ఎక్కువగానే ఉంటుంది. అసలు వారు ఏమైనా తింటారా? లేదా? అలా సన్నగా నాజూగ్గా ఎలా ఉంటారో అనే సందేహం కూడా వస్తుంది. సెలబ్రిటీలు కూడా తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు. కానీ తమ శరీరంలో కొవ్వు పెరగకుండా ఉండటానికి, ఆహారం జీర్ణం కావడానికి, ఇతర ఉదర సంబంధ సమస్యలు రాకుండా ఉండటానికి ఫిట్ నెస్ ట్రైనర్ సహాయం తీసుకుంటారు. అలియా భట్, కరీనా కపూర్, దీపికా పదుకొణె, అనన్య పాండే మొదలైన బాలీవుడ్ భామలకు ఫిట్ నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్షుక పర్వాణి ఓ ట్రిక్ షేర్ చేశారు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..

సెలబ్రిటీలు తమ శరీర సౌష్టవం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఒళ్లు పెరగకుండా ఉండటానికి ఫిట్నెస్ ట్రైనర్ల సహాయంతో ఎప్పటిప్పుడు కేలరీలను బర్న్ చేస్తుంటారు. ప్రముఖ సెలబ్రిటీలకు ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్షుక పర్వాణి భోజనం తరువాత చేసే అద్భుతమైన యోగా ఆసనం గురించి ఇన్స్టాగ్రామ్ లో వివరించారు. బోజనం తరువాత వజ్రాసనం వేయడం వల్ల మంచి ఫలితాలుంటాయని అంటున్నారు.

మోకాళ్ళ మీద కూర్చుని పాదాల మడమల మీద పిరుదులు ఆనించి కూర్చోవడాన్ని వజ్రాసనం అని అంటారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ప్రేగు ఆరోగ్యం బాగుంటుంది. అదే విధంగా మహిళలలో ఋతుచక్రం, మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉండటానికి ఈ ఆసనం సహాయపడుతుంది. భోజనం చేసిన తరువాత ఈ ఆసనం ఫాలో అయితే పై ప్రయోజనాలు చేకూరతాయి. కేవలం వజ్రాసనం మాత్రమే కాకుండా వజ్రాసనంలో కూర్చున్నప్పుడు పోషణ ముద్ర వెయడం వల్ల మరిన్ని లాభాలుంటాయి. ఈ ముద్ర వేయడానికి కుడి చేతి బొటనవేలు, చూపుడు వేలు, మధ్యవేలు మూడింటిని కలిపి ఉంచాలి. ఎడమ చేతి బొటన వేలు, మధ్యవేలు, ఉంగరపు వేలు మూడింటిని కలిపి ఉంచాలి. చలికాలంలో ఆహారం చాలా నెమ్మదిగా ఉంటుంది. వజ్రాసనంలో కూర్చుని ఈ ముద్రలు ప్రాక్టీస్ చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీన్ని 3 నిమిషాలతో మొదలుపెట్టి 15 నిమిషాల వరకు ఎంతసేపు అయినా వేయవచ్చు.

# చలికాలంలో జ్యూసులు తాగడం మంచిదేనా? ఆయుర్వేదం ఏం చెబుతోందంటే..!

చలికాలంలో కనీసం మంచినీళ్లు కూడా ఎక్కువగా తాగబుద్దేయదు. వెచ్చని వాతావరణంలో ఉండాలని, వెచ్చని ఆహారాలు తీసుకోవాలని కోరుకుంటారు. కానీ ఆరోగ్య స్పృహ ఉన్నవారు మాత్రం సీజన్ తో సంబంధం లేకుండా పచ్చి కూరగాయలు, జ్యూసులు తాగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిదేనా అంటే కాదని చెబుతోంది ఆయుర్వేదం. చలికాలంలో జ్యూసులు ఎందుకు తాగకూడదు? ఆరోగ్యం కోసం ఏ జ్యూసులు తాగితే మంచిది? ఆయుర్వేదం ఏం చెబుతోంది? పూర్తిగా తెలుసుకుంటే..

ఆయుర్వేదం ప్రకారం చలికాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. జ్యూస్ తాగడం వల్ల అలసట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. జ్యూసులలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నా సరే.. ఏవి పడితే అవి తాగకూడదు. చలికాలానికి మాత్రమే నిర్ధేశించిన జ్యూసులను తీసుకోవడం మంచిది. జ్యూసులలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర నిల్వలు పేరుకుపోయేలా చేస్తుంది. చాపకింద నీరులా బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. అందుకే చలికాలంలో ఎక్కువగా జ్యూసులు తాగకూడదు. పైగా ఇవి కూలింగ్ ఎఫెక్ట్ ఇస్తాయి. వీటిని తాగితే దగ్గు, జలుబు, అజీర్ణం, వాంతులు వంటి సమస్యలొస్తాయి. అందుకే చలికాలంలో కింద పేర్కొన్న జ్యూసులు మాత్రమే మితంగా తాగాలి.

ఆరెంజ్ జ్యూస్..

ఆరెంజ్ జ్యూస్ లో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలతో పోరడడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులు తగ్గించడంలోనూ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయి.

క్రాన్బెర్రీ జ్యూస్.

క్రాన్బెర్రీ జ్యూస్ దానిమ్మ జ్యూస్ లా ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. కడుపులో మంట తగ్గిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో టాక్సిన్లు తొలించడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షిస్తుంది.

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ జ్యూస్ (ఎబిసి)

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ మూడు కలిపి జ్యూస్ చేసుకుని తాగితే ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. ఈ జ్యూస్ లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషఇయం, పొటాషియం, ఫోలెట్ వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి.



neti_dhatri Netidhatri TV netidhatri Netidhatri News 19-08-2026 నేటిధాత్రి

# కాడి వదిలేసిన జగన్ ....!!


## ప్రతిపక్ష హోదా కోసం జగన్ మంకుపట్టు!

- జగన్ నిర్ణయంతో అసెంబ్లీకి దూరమైన వైసీపీ ఎమ్మెల్యేలు!
- ప్రజలు పంపితే సభకు రారా.. జగన్ వైఖరిపై విమర్శలు!
- సంఖ్యాబలం లేకున్నా హోదా కోసం పంతం ఎందుకు?
- ప్రజా సమస్యలపై గొంతెత్తాల్సిన ఎమ్మెల్యేల గొంతు నొక్కుతున్నారా?
- హోదా రాదని తెలిసినా సభకు దుమ్మా.. జగన్ తీరుపై ఆగ్రహం!









“ఆదిలోనే మద్దెల ఓడు” అన్నట్టుగా ఉంది మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వైఖరి. ప్రతిపక్ష హోదా కావాలంటూ గొంతెమ్మ కోరికలతో శాసనసభ సమావేశాలకు దుమ్మ కొట్టి భారత రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కుతున్నారు. చిన్న పిల్లవాడి మాదిరిగా ప్రవర్తిస్తున్న జగన్ రాజకీయ అవగాహనా రాహిత్యం ఏమిటో తేటతెల్లమవుతోంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తి తమ పక్షాన నిలబడమని ప్రజలు అసెంబ్లీకి పంపిస్తే “కాడి వదిలేసి పోయినట్టుగా” బాధ్యతలను వదిలిపెట్టి జగన్ పారిపోవడాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. అయినా ఆయనలో మార్పు అనేదే కనిపించకపోవడం ఏమిటిదో వింతగా చెప్పాలి.

జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులు, వ్యక్తిగత శత్రువులు వేర్వేరు కాదు. తన రాజకీయ ప్రత్యర్థుల్ని ఆయన వ్యక్తిగత శత్రువులుగానే చూస్తారు. గత ఐదేళ్ల కాలంలో టీడీపీ నేతలు పడిన ఇబ్బందులు.. అసెంబ్లీలో వారు ఎదుర్కొన్న అవమానాలు మరే సభలోనూ విపక్ష సభ్యులు ఎదుర్కొని ఉండరు. చివరికి చంద్రబాబునాయుడు కంటతడి పెట్టుకోవాల్సి వచ్చింది. ఇలాంటి సమయంలో ఆయనకు ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష నేత హోదాను కల్పిస్తే.. అంత కంటే తప్పిదం ఉండదని ప్రజలు అనుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఆయన వైసీపీ శాసనసభా పక్ష నేతగా ఉంటారు. పార్టీ బలం ప్రకారం మాట్లాడే అవకాశం వస్తుంది. కానీ ప్రతిపక్ష నేత హోదా మాత్రం రాదు. కోర్టులకు వెళ్లినా రాదు.. ఇదంతా తెలిసి జగన్ చేస్తున్న పోరాటం వృథానే.

### ప్రజల్లో సానుభూతి కోసమేనా?

అన్నీ తెలిసి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేయడం చాలా మందిని ఆశ్చర్య పరుస్తోంది. 40 శాతం ఓట్లు వచ్చినా తనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వడం లేదన్న సానుభూతి కోసమే.. ఈ అంశాన్ని ఎక్కువ కాలం ప్రజల్లో ఉంచాలని అనుకుంటున్నారని ప్రజలు చెబుతున్నారు. తనను వేధిస్తున్నారని సానుభూతి సంపాదించేందుకు ఈ అస్త్రాన్ని ఉపయోగించుకుంటున్నట్లుగా రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

జగన్ వైసీపీకి శాసనసభా పక్ష నేత మాత్రమేనని, తాను ప్రతిపక్ష నాయకుడు కాదనే విషయం గుర్తుంచుకోవాలని వ్యాఖ్యానిస్తున్నారు.

సంఖ్యా బలం లేకుండా ప్రతిపక్ష హోదా అడగడం సరికాదని, జగన్‌కి దూరాశ సరికాదు.

శాసనసభకు ఎన్నికవ్వడం ఎవరికైనా రాజకీయ పయనంలో ఓ కీలక మలుపు.. అసెంబ్లీలో అడుగుపెట్టకూడదన్న వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయం ఆ పార్టీ ఎమ్మెల్యేలను ఇబ్బంది పెడుతోందనిపిస్తున్నది. ఎవరి మాటా వినని సీతయ్య జగన్ వల్ల వాళ్లు తమ ప్రజలకు ప్రాతినిధ్యం వహించలేకపోతున్నామని వైసీపీ ఎమ్మెల్యేలు లోలోపల మదనపడుతున్నట్లుగా కనిపిస్తున్నారు.

జగన్ నిర్ణయం ఎమ్మెల్యేలను అసెంబ్లీకి దూరంచేసింది. శాసనసభకు ఎన్నికవ్వడం ఎవరికైనా రాజకీయ పయనంలో ఓ కీలక మలుపు.. శాసనసభలో అడుగుపెట్టడం.. ఓ అనుభూతి.. అరుదైన అవకాశం..! అసెంబ్లీలో గొంతెత్తడం.. తనను ఎన్నుకున్న ప్రజల గొంతుకలకు ప్రాణం ఇవ్వడం.. కానీ.. ఇక్కడ సభకు ఎన్నికైన సభ్యులు అసెంబ్లీలో అడుగుపెట్టడం లేదు. అధ్యక్షా... అంటూ తమ ప్రజల గోడును వినిపించడం లేదు. ఇది వారికి వారు తీసుకున్న నిర్ణయమా.. లేక రాజకీయ క్రీడలో పావులుగా మారిన వైనమా..? అర్థం కావడంలేదని రాజకీయ పరిశీలకులంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ఆ 11మంది గురించే చెప్పేది. అసెంబ్లీలోకి అడుగుపెట్టకూడదు అన్నది ఆ 11మంది నిర్ణయమా.. లేక అందులో ఒకరి నిర్ణయానికి మిగతా 10మంది కట్టుబడి ఉండాల్సిన పరిస్థితా?

### ప్రతిపక్ష హోదా కోసం జగన్ మంకుపట్టు ..

గడచిన ఏడాదిన్నర కాలంగా ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. 2024 శాసనసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయిన అప్పటి అధికార పార్టీ వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయింది. మొత్తం 175 స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వైఎస్సార్సీపీకి 11 సీట్లు వచ్చాయి. ప్రతిపక్ష హోదా రావాలంటే.. కనీసం 18 స్థానాలు గెలుచుకోవాలి. ఇక్కడ ప్రతిపక్ష హోదా ఏంటన్న దానికి ఎవరికి వారే తమకు నచ్చిన భాష్యం చెబుతున్నారు. సరే కారణం ఏదైనా కానీ.. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి డిమాండ్ చేయడం మాత్రమే కాదు.. అది ఇస్తేనే అసెంబ్లీకి వస్తాను అని ఆయన మొండిపట్టుపట్టడాన్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారు. ఎన్నికలు జరిగిన తర్వాత ఇప్పటి వరకు జరిగిన సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కాలేదు.

### పాపం వైసీపీ ఎమ్మెల్యేలు ...

జగన్ మోహనరెడ్డి తన రాజకీయ కోసం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను.. ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన ప్రతినిధులను చట్టసభలకు వెళ్లనియకుండా చేస్తున్నారని విమర్శ ఉంది. ముఖ్యమంత్రి స్థాయిలో పనిచేసిన వ్యక్తి అసెంబ్లీకి రాకపోవడమే తప్పైతే.. దానిని సమర్థించుకోవడమే కాకుండా.. మిగిలిన ఎమ్మెల్యేలను కూడా రానివ్వకపోవడం ఎంత వరకు సమంజసమన్న ప్రశ్న వస్తోంది. చాలామంది రాజకీయ నాయకులు, విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టులు ఈ నిర్ణయాన్ని తప్పు పట్టారు. అసలు జగన్ వెళ్లకపోవడమే తప్పైతే.. మిగిలిన వాళ్లని కూడా నియంత్రించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్మోహనరెడ్డి దగ్గర ప్రశ్నలకు అవకాశం తక్కువ. ఆయన చెప్పింది చేయడం మాత్రమే ఉంటుంది.

అసెంబ్లీలో అడుగుపెట్టకూడదన్న వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయం ఆ పార్టీ ఎమ్మెల్యేలను ఇబ్బంది పెడుతోందా..? ఎవరి మాటా వినని సీతయ్య జగన్ వల్ల వాళ్లు తమ ప్రజలకు ప్రాతినిధ్యం వహించలేకపోతున్నారా..? అనే సందేహాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జగన్ నిర్ణయం ఎమ్మెల్యేలను అసెంబ్లీకి దూరంచేసింది. శాసనసభకు ఎన్నికవ్వడం ఎవరికైనా రాజకీయ పయనంలో ఓ కీలక మలుపు..

శాసనసభలో అడుగుపెట్టడం.. ఓ అనుభూతి.. అరుదైన అవకాశం..! అసెంబ్లీలో గొంతెత్తడం.. తనను ఎన్నుకున్న ప్రజల గొంతుకలకు ప్రాణం ఇవ్వడం.. కానీ.. ఇక్కడ సభకు ఎన్నికైన సభ్యులు అసెంబ్లీలో అడుగుపెట్టడం లేదు. అధ్యక్షా.. అంటూ తమ ప్రజల గోడును వినిపించడం లేదు. ఇది వారికి వారు తీసుకున్న నిర్ణయమా.. లేక రాజకీయ క్రీడలో పావులుగా మారిన వైనమా..?

### పాపం వైసీపీ ఎమ్మెల్యేలు...

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల కాకుండా... మరో 10మంది ఆ పార్టీ తరపున గెలిచారు

జగన్ మోహనరెడ్డి తన రాజకీయ కోసం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను.. ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన ప్రతినిధులను చట్టసభలకు వెళ్లనియకుండా చేస్తున్నారని విమర్శ ఉంది. ముఖ్యమంత్రి స్థాయిలో పనిచేసిన వ్యక్తి అసెంబ్లీకి రాకపోవడమే తప్పైతే.. దానిని సమర్థించుకోవడమే కాకుండా.. మిగిలిన ఎమ్మెల్యేలను కూడా రానివ్వకపోవడం ఎంత వరకు సమంజసమన్న ప్రశ్న వస్తోంది. చాలామంది రాజకీయ నాయకులు, విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టులు ఈ నిర్ణయాన్ని తప్పు పట్టారు. అసలు జగన్ వెళ్లకపోవడమే తప్పైతే.. మిగిలిన వాళ్లని కూడా నియంత్రించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్మోహనరెడ్డి దగ్గర ప్రశ్నలకు అవకాశం తక్కువ. ఆయన చెప్పింది చేయడం మాత్రమే ఉంటుంది.

### జగన్ మాట్లాడే దాంట్లో హేతుబద్ధత ఉందా..?

సాంకేతికంగా హోదా ఇవ్వాలా వద్దా అన్న విషయంలో నిర్ణయం పూర్తిగా స్పీకర్‌దే. రాజకీయ పార్టీలు రాజకీయం మాత్రమే చేస్తాయి. ఘోరంగా ఓడిపోయిన జగన్‌ను.. రాజకీయంగా దెబ్బతీయాలన్నా.. ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకున్నా.. ప్రతిపక్ష నేత హోదా కూడా లేదు అని చెప్పడం కూటమికి ఉన్న ఓ ప్రధాన ఆయుధమనే చెప్పాలి. చంద్రబాబు నాయుడు రాజకీయ అనుభవజ్ఞుడు కాబట్టి ఇప్పటి వరకు ఆ ఆయుధాన్ని వాడుకోలేదంటనే అర్థమవుతుంది. తన పాలనలో చంద్రబాబును సభలో ఏ రకంగా అవమానపరిచి హేళన చేశారో అదే పరిస్థితి తనకు వస్తుందనే భయం జగన్‌ను వెంటాడుతున్నట్టుగా కనిపిస్తున్నది. ప్రతిపక్ష హోదా కావాలని కోరడంలో హేతుబద్ధత లేదని తెలిసి కూడ ఆయన అదే డిమాండ్‌ను పట్టుకుని మొండిగా వ్యవహరించడాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

ఎవరైనా యుద్ధంలోనో.. పందెంలోనో గెలిచి తాము అనుకున్నది సాధించుకోవాలి. కానీ ఆయన మాత్రం నేను పాల్గొన్నాను.. కాబట్టి నాకు ఏదో ఒకటి ఇవ్వాలి అనడాన్ని చూస్తే పిల్లవాడు చాక్లెట్ కోసం మారాం చేసినట్టుగా ఉంది. అంతేకాని పరిణతి చెందిన రాజకీయనాయకత్వ లక్షణాలు ఉండి ఉంటే జగన్ ప్రతిపక్ష హోదా కోసం సభకు ఇంత రాద్ధాంతం చేసే వారు కాదనేది ప్రజల భావన. అంతెందుకు ఇదే పరిస్థితి తెలుగుదేశానికి వచ్చి ఉంటే జగన్ మోహనరెడ్డి ఏం చేసి ఉండేవారు అన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. నూటికి నూరుశాతం ఆయన ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఒప్పుకోరు అన్నది రాజకీయాలపై కనీస అవగాహన ఉన్నవారెవరికైనా అవగతమయ్యే విషయం. దీనికి రుజువు కావాలంటే.. జగన్ మోహనరెడ్డే ఇచ్చారు చూసుకోండి. అసెంబ్లీ సాక్షిగా ఆయన ఏం మాట్లాడారో వింటే.. ప్రతిపక్ష హోదా విషయంలో ఆయన వైఖరి ఏంటన్నది అర్థం అవుతుంది.

మరి అప్పుడు .. “నాలుగు సీట్లు తక్కువొస్తే.. నీకు ప్రతిపక్ష హోదా కూడా పోయేది బాబూ...” చంద్రబాబును గేలిచేసిన జగన్ .. ఇప్పుడు వాళ్లు గెలిస్తే.. ఎందుకు ఇంతలా గింజుకుంటున్నారు. అసలు ప్రతిపక్ష హోదా లేకపోతే ఏంటి.. ఎమ్మెల్యేగా ఆయన ప్రధాన కర్తవ్యం.. అసెంబ్లీకి హాజరు కావడం కదా.. శాసనసభ్యుడు అంటే ఏంటి.. శాసనసభకు ప్రాతినిధ్యం వహించేవాడు అని కదా.. మరి ఆ సభకు ప్రతినిధి.. సభకు హాజరుకావాలన్నది ప్రాథమిక విషయం కదా.. అది ఎంత ప్రాథమికమైన సూత్రమైనా.. జగన్ మోహనరెడ్డి అంతే.. తాను పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్లు అంటారు. ఆయన పక్కనున్నోళ్లు కూడా అవును అని చెప్పాల్సిందే... వాళ్లకు మరో అవకాశం లేదు.

### అసలు నిబంధనలు ఏం చెబుతున్నాయి..?

అసెంబ్లీలో ప్రతిపక్ష నేత గుర్తింపుకోసం ఎలాంటి చట్టం నిబంధనలు లేవు. పార్లమెంట్‌లో పాటించే విధానాన్నే ఇక్కడా అనుసరిస్తారు. ప్రతిపక్షనేత హోదాను గుర్తించడానికి ముందు మూడు అంశాలు చూడాలి.

### 1. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం

ఈ చట్టం ప్రధానంగా ఎన్నికల నిర్వహణ, పార్లమెంట్ సభ్యత్వ అర్హత/అనర్హతలు, ఉపఎన్నికలు, ఎన్నికల ప్రక్రియ వంటి విషయాలను మాత్రమే వివరిస్తుంది. ఇందులో ప్రతిపక్ష పార్టీ/ ప్రతిపక్ష నాయకుడు అనే భావన, మార్గదర్శకాలు స్పష్టంగా లేవు.

### 2. ప్రతిపక్ష నాయకుడి గుర్తింపు చట్టం

1977లో పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుల జీతభత్యాలకు సంబంధించిన ప్రత్యేక చట్టం వచ్చింది. దీని ప్రకారం ప్రతిపక్ష నాయకుడు అంటే:

అధికారపార్టీ తప్ప మిగిలిన పార్టీలలో, రెండు సభల్లోనూ (లోక్‌సభ, రాజ్యసభ), అత్యధిక సభ్యులు కలిగి ఉన్న పార్టీకి నేత. అతనిని ఆ సభ స్పీకర్ (లేదా చైర్మన్) “ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించాలి.

కానీ ఆ పార్టీకి మొత్తం సీట్లలో కనీసం 1/10 వంతు (10 శాతం) సీట్లు ఉండాలి.

### 3. ఎందుకు 10 శాతం నిబంధన వచ్చింది?

1951 చట్టంలో అయినా.. 1977 చట్టంలో అయినా... 10 శాతం అన్న మాట లేదు.

కానీ మొట్టమొదటి లోక్‌సభ స్పీకర్ జి.వి. మావలంకర్ అప్పట్లో ఒక రూలింగ్ ఇచ్చారు.. “ఏ పార్టీ అయినా పార్లమెంటరీ పార్టీగా పరిగణించాలంటే, ఆ సభ మొత్తం సీట్లలో కనీసం 1/10 (10 శాతం) సీట్లు ఉండాలని రూలింగ్ ఇచ్చారు. ఆయన తర్వాత వచ్చిన స్పీకర్లు కూడా ఈ నిబంధనను కొనసాగించారు.

కాబట్టి ఆ చట్టం, స్పీకర్ రూలింగ్ ప్రకారం 10 శాతం నిబంధన ఫాలో అవుతున్నారు. అందుకే జగన్ పార్టీకి కూడా 10 శాతం సీట్లు లేకపోవడంతో అధికారికంగా ప్రతిపక్ష హోదా రాదని స్పీకర్ మొదట్లోనే స్పష్టంచేశారు. అయినా తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న ధోరణితో జగన్ రెడ్డి వ్యవహరించడం వల్ల వైసీపీ ఉనికే ప్రశ్నార్థకంగా మారబోతున్నది.

### అసెంబ్లీ నిబంధనలు (ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాల నియమావళి) ప్రకారం..

సభ్యుడు అసెంబ్లీకి రాలేకపోతే, సమావేశాల ప్రారంభంలో లేదా మధ్యలో స్పీకర్‌కి దరఖాస్తు ఇవ్వాలి. స్పీకర్ ఆ దరఖాస్తును సభ ముందు పెడతారు. సభ ఓటుతో ఆ గైర్హాజరును ఆమోదిస్తే అది “గైర్హాజరు సెలవు”. ఒకసారి గైర్హాజరు సెలవు ఇచ్చిన తర్వాత, ఆ రోజులు 60 రోజుల లెక్కలోకి రావు. ఇవన్నీ చేయకుండా వరుసగా 60 రోజులు (శాసనసభ జరిగిన రోజులు) గైర్హాజరైతే.. ఆటోమేటిగ్గా ఆ సీటు ఖాళీ అయిపోతుంది. అయితే ఇందులో కూడా స్పీకర్‌దే తుది నిర్ణయం. అలా ఆ సీటు ఖాళీ అయిందని ఆయన నోటిఫికేషన్ ఇస్తేనే అది అమలవుతుంది. ఇంకో సమావేశానికి జగన్ సహా.. వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరైతే.. వారిని స్పీకర్ అనర్హులుగా ప్రకటించేయొచ్చు..

### రాజకీయ శపథాలు

అసెంబ్లీకి రాను అని శపథాలు ఆంధ్రప్రదేశ్‌కు కొత్తకాదు.. అప్పట్లో అసెంబ్లీలో అడుగుపెట్టను అని భీష్మించిన ఎన్టీఆర్.. సీఎం అయ్యే వరకూ తన ప్రతిజ్ఞ కొనసాగించారు. మొన్నటి ఎన్నికలకు ముందు అసెంబ్లీలో చోటు చేసుకున్న ఘోర పరిణామాలతో కలత చెందిన చంద్రబాబు... అసెంబ్లీ సాక్షిగానే.. తాను సీఎంగానే వస్తానని ప్రతిన బూనారు. అయితే ఆయన చెప్పిన తర్వాత 60రోజులు సమావేశాలు జరగలేదు. ఇప్పుడు జగన్ మోహనరెడ్డి తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు అని అడుగు పెట్టనంటున్నారు. అయితే సభా నాయకుడు చంద్రబాబు దీనికి సమాధానం ఇచ్చారు. లేని హోదాను తాము ఎలా ఇవ్వగలమంటున్నారు. పైగా చాలా మంది జగన్ తన నిర్ణయానికి సరైన సమర్థన ఇచ్చుకోలేకపోతున్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీసే మంచి అవకాశాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారా అని కూడా అనిపిస్తుంది. అసలు ఆయన వాదనలో ఏమాత్రం బలం ఉన్నట్లు కూడా కనిపించదు.


చంద్రబాబు కుటుంబాన్ని దూషించారు కాబట్టి ఆయన చర్యను సమర్థించుకోవడానికి.. ఆయనకు కారణం కనిపించింది. కానీ జగన్ చెప్పేదాంతో ఎవ్వరూ ఏకీభవించలేకపోతున్నారు. ప్రతిపక్ష నాయకుడు కాకపోయినా జగన్ మోహనరెడ్డి.. ఓ పార్టీకి శాసనసభా పక్ష నాయకుడు.. ఆయనకు పార్టీ శాసనసభా నాయకుడిగా కచ్చితంగా సమయం వస్తుంది. అప్పట్లో లోక్‌సత్తా తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణకు కూడా సమయం ఇచ్చారు. ఇప్పటికీ తెలంగాణ అసెంబ్లీలో ఏకైక కమ్యూనిస్టు ఎమ్మెల్యేకు సమయం వస్తున్న విషయాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రి గుర్తించకుండా గొంతెమ్మ కోరికలు కోరడం విడ్డూరంగా ఉంది. కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న సంగతి జగమెరిగిన సత్యం. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుండడంతో ప్రతిపక్షాలకు ఏ పని లేకుండా పోయిందనే చెప్పాలి. ఒక వేళ సభకు హాజరైతే సమస్యలు అనేవే లేనప్పుడు ప్రస్తావించడానికి ఏమి ఉంటుందనే భావనతో ప్రతిపక్ష హోదాను అడ్డు పెట్టుకుని సభకు గైర్హాజరవుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో స్పష్టంగా వినిపిస్తోంది. అందుకే సభకు రాకుండా ముఖం చాటేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

జగన్‌కు చంద్రబాబును ఎదురించాలనో.. లేక తనను ఓడించి అధికారానికి దూరంచేశారనే ఈర్ష్య, మొండి పట్టుదలలో ఏదో ఒక కారణం ఉండి ఉండవచ్చు. కానీ.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఏం చేశారు. వాళ్లని ఎందుకిలా ఇబ్బంది పెడుతున్నారు. వాళ్లలో నలుగురు మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారే.. తమ సీట్లో కూర్చుని కనీసం ఒక్కసారైనా అధ్యక్షా.. అని అనాలని వాళ్లకు ఉండదా.. వాళ్ల గొంతు నొక్కడం ఏమాత్రం సమంజసం..?




# ఉరిశిక్షను రద్దు చేయండి

- ఇతర సులువైన మరణాలను ప్రసాదించండి
- సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ కొట్టివేత



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

మరణశిక్ష పడిన దోషులను ఉరిశిక్ష నుంచి తప్పించి, సులువుగా మరణించే ప్రక్రియను చేపట్టాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలో భాగంగా కొన్ని కేసుల్లో ఉరి తీస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉరి వేసి దోషిని చంపే ప్రయత్నాలను ఆపేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఉరికి బదులుగా, మరేదైనా నొప్పిలేని విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది.

కాలం చెల్లిన ఉరి విధానాన్ని బహిష్కరించి, దాని స్థానంలో నొప్పి లేకుండా మరణశిక్షను అమలు చేసే విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలైంది. అయితే ఆ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఇక ఈ కేసులో ఇదే తుది తీర్పు కాదని, భవిష్యత్తులో ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించవచ్చని, ఒకవేళ ప్రత్యామ్నాయ మరణాలపై ఏవైనా శాస్త్రీయ ఆధారాలు ఉంటే, దాని ప్రకారం మరణశిక్షను అమలు చేయవచ్చని కోర్టు తన తీర్పులో అభిప్రాయపడింది.

ప్రస్తుతం రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని, కానీ భవిష్యత్తులో రాజ్యాంగ ధర్మాసనం ఈ విధానంపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంటుందని కోర్టు తెలిపింది. శాస్త్రీయ విధానాల్లో మరణశిక్షను అమలు చేసే అంశంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవచ్చని కోర్టు అభిప్రాయపడింది.

సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సీఆర్పీసీలోని సెక్షన్ 354(5) కింద ఉరి ద్వారా మరణ శిక్షను అమలు చేస్తారు. అయితే ఆ సెక్షన్‌ను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. మరణశిక్ష అమలులో భాగంగా ఉరికి బదులుగా ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వాలని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. అనేక దేశాలు ఉరి తీయడానికి బదులుగా ప్రత్యామ్నాయ రీతిలో మరణశిక్షలను అమలు చేస్తున్నాయన్నారు. మరణశిక్ష అమలు రీతులపై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి తెలిపారు. విషపూరిత ఇంజెక్షన్ ద్వారా మరణశిక్ష అమలు చేసే విధానం విజయవంతంగా జరగడం లేదని సీనియర్ న్యాయవాది వినాక్షి ఆరోరా వాదించారు. ఈ అంశంలో కమిటీని ఏర్పాటు చేయాలని ఆ న్యాయవాది కోరారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



సంగెం, నేటిధాత్రి:

వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. గౌడ సంఘం కుల పెద్దమనిషి పోశాల సాంబయ్య ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమంలో ముమ్మిడివరం గ్రామ సర్పంచ్ నాళం వీరస్వామి, గౌరవ పెద్దమనిషి దుడ్డే చిరంజీవి, గౌడ సంఘం అధ్యక్షుడు మడత శీను, మొండ్రాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరికి యాకయ్య, గ్రామ సేవకులు కక్కెర్ల వీరస్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, కుల పెద్దలు దుడ్డే కుమారస్వామి, పురుషోత్తం రెడ్డి, కడుతూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లైనా.. అంటరానితనం ఎందుకు?

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుల వివక్షను పెంచిపోషిస్తున్నాయి
- మల్లికార్జున ఖర్గేకు అవమానంపై డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆగ్రహం

హనుమకొండ, నేటిధాత్రి:

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తయినా అంటరానితనం, కుల వివక్ష కొనసాగడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఆరూరి సాంబయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున ఖర్గేకు జరిగిన అవమానాన్ని నిరసిస్తూ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### కుల వివక్షకు తావెక్కడిది?

ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా కుల వివక్ష, అంటరానితనం కొనసాగడం అత్యంత బాధాకరమన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కుల వివక్షకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు.

### ఖర్గేకు అవమానంపై తీవ్ర ఖండన

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న కార్యక్రమంలో ఆయన పట్ల వివక్ష చూపుతూ వేదికను పసుపు నీటితో శుద్ధి చేశారనే ఘటనను డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఇలాంటి కుల వివక్షకు,



అంటరానితనానికి ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు.

### బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు అంటరానితనాన్ని, కుల వివక్షను పెంచిపోషిస్తున్నాయని డాక్టర్ రామకృష్ణ విమర్శించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### కఠిన చర్యలు తీసుకోవాలి

కుల వివక్షకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బందల భద్రేయ, దబ్బేట రమేష్, శ్వేత, నత్తి కొర్నేల్, వినయ్, నరేష్, రణధీర్, అనిత తదితరులు పాల్గొన్నారు

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999